# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -152 | పేజీలు - 8 | వెల ₹03/- | మంగళవారం 8 సెప్టెంబర్ 2026


### త్రివిధ దళాల సామర్థ్యం
## మరింత బలోపేతం

1.10 లక్షల కోట్లతో ఆయుధాలు కొనుగోళ్లు

అత్యాధునిక ఆరుద్ర రాడార్లుకు ప్రాముఖ్యత

కొనుగోళ్ల ప్రతిపాదనలకు ఆమోదముద్ర



2లో.

### తెలంగాణలో 'ఎస్ఐఆర్'
## మరోసారి పొడిగింపు

అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్స్ స్వీకరణ

సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తిని అంగీకరించిన ఎన్నికల సంఘం

నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా విడుదల




**హైదరాబాద్, సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7వ తేదీ

మిగతా 2లో.

# డీఎస్సీపై ఆరోపణలు నిరాధారం

## వేధిస్తే కఠిన చర్యలు: ఏపీ ప్రభుత్వం



స్పోర్ట్స్ కోటా ఎంపికలు పారదర్శకంగా జరిగాయన్న క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)

ఉపాధ్యాయులను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

టెట్ అర్హతలపై పలువురు అభ్యర్థుల విషయంలో స్పష్టత ఇచ్చిన అధికారులు

**అమరావతి సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**

ఏపీ మెగా డీఎస్సీ 2025 నియామకాలపై గత పది రోజులుగా సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల్లో వస్తున్న ఆరోపణలను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. స్పోర్ట్స్ కోటా సహా ఇతర నియామకాల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని, మొత్తం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని స్పష్టం చేసింది. అమరావతిలోని విద్యాభవన్ లో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) వైస్ ఛైర్మన్ అండ్ ఎండీ భరణి సంయుక్తంగా

మిగతా 2లో.

# కార్యకర్తలే పార్టీకి బలం..

## లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో చంద్రబాబు



కార్యకర్తలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేయాలని ఎమ్మెల్యేలకు సీఎం సూచన

సమస్యల పరిష్కారంలో మంత్రులు పూర్తి బాధ్యత వహించాలని స్పష్టీకరణ

ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి నియోజకవర్గానికి రూ.1 కోటి కేటాయింపు

టెక్నాలజీతో వందేళ్ల పనిని పదేళ్లలో పూర్తి చేయవచ్చన్న ముఖ్యమంత్రి

**అమరావతి సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**

తెలుగుదేశం పార్టీ నిర్వహించిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల రాజకీయ, ఆర్థిక సాధికారతకు కృషి చేయాలని, అదే సమయంలో స్వర్ణాంధ్ర విజన్-2047ను క్షేత్రస్థాయిలో అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని స్పష్టం చేశారు. కార్యకర్త బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందని, వారిని నిరాశకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఆయన ఉద్ఘాటించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "టీడీపీ కార్యకర్త హుషారుగా ఉంటే గెలుపును ఎవరూ ఆపలేరు. కార్యకర్తల్లో చాలా మంది

మిగతా 2లో.

# డీఎస్సీలో స్కామ్ జరిగింది..

## మంత్రి లోకేశ్ రాజీనామా చేసి, సీబీఐతో విచారణ జరిపించాలి: సజ్జల

**అమరావతి సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**

రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) నియామక ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తుండడం తెలిసిందే. ఇది 'క్యాష్ ఫర్ టీచర్ పోస్ట్' స్కామ్ అని అభివర్ణించిన వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి.. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని, ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.



మిగతా 2లో.

# రాయలసీమకు జలధారలు

ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతానికి జేజేఎం - అమరజీవి జలధారలు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో తాగు నీటి సమస్యకు పరిష్కారం

ఇంటేక్ వెల్, నీటి శుద్ధి కేంద్రాలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల పనుల్లో పురోగతి

130 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం పూర్తి

శరవేగంగా సాగుతున్న రూ. 2,370 కోట్ల భారీ తాగునీటి ప్రాజెక్టు పనులు

18 మండలాలు, 3,163 ఆవాసాలకు స్వచ్ఛమైన తాగునీరు లక్ష్యం




2లో.



## రాష్ట్రానికి మూడో ప్రత్యామ్నాయం

ఆ రెండు ఫ్యాక్షన్ పార్టీలే.. ప్రజలకు గోరంత, తమకు కొండంత వాటి ఎజెండా: విజయసాయిరెడ్డి

కొత్త పార్టీ పెట్టడానికి ముందు ప్రజల సమస్యలు వివరిస్తానని వెల్లడి

ఏపీలో వైసీపీ, టీడీపీ, జనసేనలకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శ

రాష్ట్ర సంపదను దోచుకోవడమే ఆ పార్టీల ఎజెండా అని వ్యాఖ్య

ఈ పరిస్థితుల్లో మూడో ప్రత్యామ్నాయం తప్పనిసరి అన్న విజయసాయి

**అమరావతి సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో తాను ఏర్పాటు చేయబోయే నూతన రాజకీయ పార్టీ జెండా, అజెండాను ప్రకటించే ముందు, రాష్ట్రంలోని సమస్యలను ప్రజల ముందు ఉంచుతానని స్పష్టం చేశారు. ఏపీకి ఇప్పుడు మూడో ఓ

మిగతా 2లో.

# స్పీకర్‌పై ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు..


## సభలో కన్నీరు పెట్టిన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్

కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం

ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి చైర్మన్‌ను కోరిన వైనం

బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో రాజకీయ దుమారం నెలకొంది. మరోవైపు మంత్రి సీతక్క భావోద్వేగానికి గురికాగా, స్పీకర్ గడ్డం

మిగతా 2లో.

### అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్
# బిగ్ ఫైట్..

కేటీఆర్ అరెస్టు, టీషర్ట్ విప్పేసిన హరీశ్ రావు


కేటీఆర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్-పోలీసుల మధ్య తోపులాట

పలువురు నేతలు టీషర్టులు విప్పి నిరసన

నేతలకు గాయాలైనట్లు బీఆర్ఎస్ ఆరోపణ

కౌశిక్‌రెడ్డి సహా నేతలతో పోలీసుల వాగ్వాదం



2లో.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# కార్యకర్తలే పార్టీకి బలం..

**మొదటిపేజీ తరువాయి**

పేదవారు ఉన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు వారికి అందేలా చూడాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగా పనిచేసిన వారికి, అక్కడి పరిస్థితులను బట్టి టికెట్లు కేటాయిస్తాం. వారు వ్యాపారాలు చేసుకుని అభివృద్ధి చెందేలా ఎమ్మెల్యేలు ప్రోత్సాహం, మార్గనిర్దేశం అందించాలి. ప్రజలు మెచ్చే విధంగా కార్యకర్తలకు న్యాయం చేస్తాం" అని హామీ ఇచ్చారు. జిల్లాల్లో, నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే బాధ్యతను మంత్రులు తీసుకోవాలని, లేనిపక్షంలో వారే జవాబుదారీగా ఉండాల్సి వస్తుందని హెచ్చరించారు.

**విజన్-2047తో నియోజకవర్గాల అభివృద్ధి**

స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విజన్‌కు నియోజకవర్గాల స్థాయిలో ఎమ్మెల్యేలు తమ ఆలోచనలతో విలువ జోడించాలని (వాల్యూ ఎడిషన్) సూచించారు. "విజన్ ప్లాన్ అమలు చేస్తే అభివృద్ధి సాధ్యమవడమే కాదు, ఎన్నికల్లోనూ గెలుపు ఖాయం. పేద-ధనిక మధ్య అంతరాలు తగ్గించడమే ఈ విజన్ ప్రధాన లక్ష్యం. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ, ప్రతి నియోజకవర్గానికి రూ.1 కోటి చొప్పున కేటాయించాలని నిర్ణయించాం" అని తెలిపారు.కేంద్ర మంత్రులుగా ఉన్నవారు జాతీయ స్థాయిలో శాఖలను పర్యవేక్షిస్తున్న స్ఫూర్తితోనే తమ జిల్లాలను అభివృద్ధి చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల్లో ఉన్నత విద్యావంతులు, రిటైర్డ్ ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు ఉన్నారని, వారంతా తమ అనుభవంతో విజన్ డాక్యుమెంట్లను అధ్యయనం చేసి, వినూత్నంగా ఆలోచించాలని కోరారు. "వందేళ్లలో జరిగే పనులను పదేళ్లలో పూర్తి చేసే టెక్నాలజీ ఇప్పుడు అందుబాటులో ఉంది. ప్రతి ఎమ్మెల్యే అకుంఠిత దీక్షతో పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు" అని చంద్రబాబు అన్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు 28 కొత్త పాలసీలు తీసుకొచ్చినట్లు ఆయన గుర్తుచేశారు.

## త్రివిధ దళాల సామర్థ్యం మరింత బలోపేతం

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.** దేశ త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణశాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఏకంగా 1.10 లక్షల కోట్ల రూపాయల వ్యయంతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోళ్లకు పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ పలు కీలక ప్రతిపాదనలకు ప్రాథమిక ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆమోదం పొందిన ప్రతిపాదనల్లో 98 శాతం దేశీయ రక్షణ రంగ సంస్థల నుంచే కొనుగోళ్లు చేయనున్నట్లు స్పష్టం చేసింది.సాయుధ దళాల ఆధునీకరణే లక్ష్యంగా ఈ ఏడాదిని 'సంస్కరణల సంవత్సరం'గా ప్రకటించిన రక్షణశాఖ త్రివిధ దళాల బలోపేతానికి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎలాంటి పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా సైన్యానికి అవసరమైన ఆయుధ పరికరాల సేకరణకు పచ్చజెండా ఊపింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఏకంగా రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ప్రాథమిక ఆమోదముద్ర వేసింది. డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో భారత సైన్యానికి అవసరమైన కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ రెక్కీ వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాలు కలుషితమైన ప్రాంతాలను గుర్తించి, పర్యవేక్షించడంతో పాటు మార్కింగ్ చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అత్యంత క్లిష్టమైన సరిహద్దు భూభాగాల్లో దళాల వేగవంతమైన కదలికలు, లాజిస్టిక్స్, ఆపరేషనల్ సపోర్ట్ కోసం హై మొబిలిటీ వెహికల్స్ కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. శత్రువులకు ముకుతాడు వేసేలా సవాలుతో కూడిన ప్రాంతాల్లో అత్యంత వేగంగా, సమర్థవంతంగా మందుపాతరలను అమర్చేందుకు సెల్ఫ్-ప్రొపెల్డ్ మెకానికల్ మైన్ లేయర్స్ కొనుగోలుకు సైతం ఆమోదముద్ర వేసింది. యుద్ధ సమయాల్లో క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాల్లో అత్యంత సంక్లిష్టమైన మిషన్లలో కీలకంగా వ్యవహరించే అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు, ట్రాల్ ట్యాంకులు, సర్వత్ర బ్రిడ్జ్ సిస్టమ్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది.

భారత నావికాదళం కోసం 'ఆరుద్ర' రాడార్లతో పాటు మెరైన్ గ్యాస్ టర్బైన్ల రూపకల్పన, అభివృద్ధి, కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. వివిధ నావల్ ఎయిర్ స్టేషన్లలో ప్రస్తుతం ఉన్న ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక ఆరుద్ర రాడార్లను ప్రవేశపెట్టనున్నారు. యుద్ధనౌకలకు ఇంధన సిస్టమ్‌గా పనిచేసే మెరైన్ గ్యాస్ టర్బైన్ల కొనుగోలుతో ఇంజిన్ల విషయంలో విదేశీ సంస్థలపైన ఆధారపడటం తగ్గుతుందని రక్షణ శాఖ స్పష్టం చేసింది.భారత వాయుసేనకు చెందిన ఫైటర్ జెట్లు, రవాణా విమానాలు, హెలికాప్టర్ల యుద్ధ సామర్థ్యాన్ని పెంచే పలు ప్రతిపాదనలకు సైతం డీఏసీ ఆమోదం తెలిపింది. శత్రుదేశాల నిఘా రాడార్లను సమర్థంగా అడ్డుకునే గ్రౌండ్-బేస్డ్ మల్టీ-పర్పస్ జామర్ల కొనుగోలుకు పచ్చజెండా ఊపింది. రక్షణ వ్యవస్థల భద్రతను డిజిటలైజ్ చేస్తూ 'డిఫెన్స్ ఫోర్సెస్ సెక్యూర్ యాక్సెస్ కార్డ్' వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు డీఏసీ అంగీకారం తెలిపింది. దీని ద్వారా దళాల్లో ఇప్పటివరకు ఉన్న పాత పేపర్ గుర్తింపు కార్డులు, పాస్‌లు, పర్మిట్ల స్థానంలో పరస్పరం పనిచేసే అత్యాధునిక స్మార్ట్ కార్డులను అమలు చేయనున్నారు. ఈ కొనుగోలులో 98 శాతం దేశీయ పరిశ్రమల నుంచే సేకరించనున్నట్లు రక్షణ శాఖ స్పష్టం చేసింది. తద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి మరింత ఊతమిస్తుందని వెల్లడించింది.

## తెలంగాణలో 'ఎస్ఐఆర్' మరోసారి పొడిగింపు

**మొదటిపేజీ తరువాయి**

వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు సవరించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది.

గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిష్కరించిన అనంతరం నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ నిర్ణయంతో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారికి, అలాగే జాబితాలో తప్పులను సరిదిద్దుకోవాలనుకునే వారికి అదనపు సమయం లభించినట్లయింది.

## అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ బిగ్ ఫైట్..



**హైదరాబాద్, సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**

తెలంగాణ అసెంబ్లీ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం కాస్తా తోపులాటకు దారితీసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు పార్టీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావు, సుధీర్‌రెడ్డి, వివేకానందరెడ్డి సహా పలువురు నేతలు టీషర్టులు విప్పేసి నిరసన తెలిపారు.

ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బ్లాక్ డ్రెస్‌లో అసెంబ్లీకి వచ్చారు. అయితే నల్ల దుస్తులతో లోపలికి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను అసెంబ్లీలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు.లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో ఎమ్మెల్యేలు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి సహా పలువురు నేతలు పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నేతలకు గాయాలైనట్లు ఆ పార్టీ నాయకులు ఆరోపించారు.హరీశ్‌రావు, సుధీర్‌రెడ్డి, వివేకానందరెడ్డి సహా పలువురు నేతలు టీషర్టులు విప్పేసి నిరసన తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పా? అని నిలదీశారు. ఎన్నికల హామీల అమలుపై ప్రశ్నించకుండా తమను అడ్డుకుంటున్నారని ఆరోపించారు.టీషర్టులు ధరించడంపై పోలీసులు అభ్యంతరం చెప్పడాన్ని కూడా బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు. రాహుల్ గాంధీ టీషర్ట్ ధరిస్తే తప్పు లేనప్పుడు తమకు ఎందుకు అభ్యంతరం చెబుతున్నారని నిలదీశారు.పిల్లలకు ఉద్యోగాలు అడిగితే విద్యార్థులపై పోలీసులు దాడులు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఇదేం పాలన? అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. తాజా పరిణామాలతో అసెంబ్లీ ప్రాంగణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# డీఎస్సీపై ఆరోపణలు నిరాధారం

**మొదటిపేజీ తరువాయి**

మీడియా సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడించారు. ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడితే కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**స్పోర్ట్స్ కోటా నియామకాలు పారదర్శకం: శాప్**

స్పోర్ట్స్ కోటా ఎంపికలు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే జరిగాయని శాప్ ఎండీ భరణి తెలిపారు. తుది జాబితాకు ముందు 1:5 నిష్పత్తిలో అభ్యర్థుల జాబితాను విడుదల చేసి, 2025 ఆగస్టు 8 నుంచి 14 వరకు అభ్యంతరాలకు అవకాశం కల్పించామని, ఆ సమయంలో జూడో సర్టిఫికెట్లపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని వివరించారు.

ప్రస్తుతం హైకోర్టులో ఉన్న ప్రజాప్రయోజన వ్యాజ్యం (డబ్ల్యూ.పి. 170) కూడా డీఎస్సీ నియామకాలు పూర్తయిన ఏడాది తర్వాత దాఖలైందని, దాని పరిధి 2018 నుంచి జరిగిన అన్ని క్రీడా కోటా నియామకాలపై ఉందని తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో రాత పరీక్ష మార్కులతో సంబంధం లేకుండా క్రీడాకారుల ప్రతిభకే తొలి ప్రాధాన్యత ఉంటుందని, ఇది రాష్ట్ర, జాతీయ స్థాయిలో సాధారణ ప్రక్రియ అని స్పష్టం చేశారు.

కొందరు క్రీడాకారులపై వచ్చిన ఆరోపణలను కూడా అధికారులు ఖండించారు. జాతీయ స్థాయి బాక్సర్ పెద్ద అప్పల రాజు విషయంలో ఆన్‌లైన్‌లో పొరపాటున సోదరుడి సర్టిఫికెట్ అప్‌లోడ్ చేసినా, తర్వాత సరిదిద్దుకున్నారని.. ఆయన పత్రాలన్నీ నిజమైనవేనని వీడియో ఫుటేజ్‌తో సహా నిర్ధారించుకున్నామని తెలిపారు. అలాగే, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా టీడీపీ ఎమ్మెల్యే కోన రవికుమార్ సంతకం చేయడంపై మాట్లాడుతూ.. జాతీయ సమాఖ్య అధికారికంగా అనుమతి ఇచ్చినందునే ఆయన సంతకం చేశారని, ఇది నిబంధనలకు విరుద్ధం కాదని స్పష్టం చేశారు.

**టెట్ అర్హతలపై పూర్తి స్పష్టత**

టెట్ అర్హత మార్కుల విషయంలో వచ్చిన ఆరోపణలపై విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా వివరణ ఇచ్చారు. కర్నూలుకు చెందిన అభ్యర్థి ప్రభాకర్ (బీసీ) టెట్‌లో 77 మార్కులు సాధించి అర్హత పొందారని, దీనిపై మరింత స్పష్టత కోసం సెప్టెంబర్ 5న త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు.

అదేవిధంగా, జంపాల ఉష (బీసీ) 2012లోనే టెట్‌లో 80 మార్కులతో అర్హత సాధించారని, అప్పట్లో లాంగ్వేజ్ పండిట్లకు ప్రత్యేక టెట్ లేదని, ఆ సర్టిఫికెట్ చెల్లుబాటు అవుతుందని స్పష్టం చేశారు. మిగిలిన అభ్యర్థుల అర్హతలు కూడా నిబంధనల ప్రకారమే ఉన్నాయని వెల్లడించారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారీ రెవెన్యూ శాఖ పరిధిలోని అంశమని, అనుమానం ఉన్న సర్టిఫికెట్లను పునఃపరిశీలన కోసం జిల్లా కలెక్టర్లకు పంపామని తెలిపారు.

# డీఎస్సీలో స్కామ్ జరిగింది..

**మొదటిపేజీ తరువాయి**

సోమవారం అమరావతిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీచర్ పోస్టులను అడ్డగోలుగా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలపై ప్రభుత్వ పెద్దలు స్పందించకుండా, పాఠశాల విద్య కమిషనర్, శాప్ ఎండీ వంటి అధికారులతో మొక్కుబడి సమాధానాలు ఇప్పించి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జీవో)లను మార్చడం వంటి కీలక నిర్ణయాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, 'డీ ఫ్యాక్టో సీఎం'గా వ్యవహరిస్తున్న మంత్రి లోకేశ్‌కు తెలియకుండా జరగవని, కాబట్టి శాఖాపరమైన విచారణలతో ప్రయోజనం లేదని సజ్జల స్పష్టం చేశారు.'మెగా డీఎస్సీ' పేరుతో కొత్తగా ఉద్యోగాలు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని, కానీ వాస్తవానికి తమ ప్రభుత్వ హయాంలో జగన్ నోటిఫై చేసిన 6,300 పోస్టులనే ఇప్పుడు భర్తీ చేస్తున్నారని సజ్జల గుర్తుచేశారు. పారదర్శకతకు విరుద్ధంగా, ఎంపిక వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచకుండా, అభ్యర్థులకు 'వ్యక్తిగత సమాచారం' పంపి గోప్యత పాటిస్తున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా సజ్జల పలు ఆరోపణలు చేశారు. కోచింగ్ సెంటర్ల ద్వారా 120 ప్రశ్నలను రూ. 3 లక్షలకు అమ్ముకున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయని పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటాలో చంద్ర నాయక్, సుధా రాణి, రియాజుల్లా, పావని వంటి వారు జరగని క్రీడల్లో పాల్గొన్నట్లు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించారని ఆరోపించారు. పరీక్ష రాయకుండానే రూ. 15 లక్షలు చెల్లించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సంపాదించినట్లు ఓ మహిళా అభ్యర్థి టెలివిజన్‌లో అంగీకరించిన విషయాన్ని ప్రస్తావించారు. అనంతపురంలో గణితం డిగ్రీ ఉన్న తిరుమల అనే అభ్యర్థిని ఇంగ్లీష్ టెట్‌లో అర్హత లేకపోయినా ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా నియమించారని, 75 మార్కులు కటాఫ్ ఉండగా 63 మార్కులు వచ్చిన బీసీ అభ్యర్థి విశ్వేశ్వరరావును ఎంపిక చేశారని పేర్కొన్నారు. ప్రభాకర్ అనే అభ్యర్థిపై 2025 డిసెంబర్‌లో ఆర్డీవో ఇచ్చిన నివేదికను కలెక్టర్ తొక్కిపెట్టారని ఆరోపించారు.పశ్చిమ బెంగాల్, హర్యానా వంటి రాష్ట్రాల్లో జరిగిన టీచర్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌లలో మంత్రులు, ఉన్నతాధికారులు సీబీఐ, ఈడీ విచారణలు ఎదుర్కొని జైలుకు వెళ్లిన విషయాన్ని సజ్జల గుర్తుచేశారు. "ఎంతకాలం బాధ్యులైన వారిని కాపాడతారు?" అని ప్రశ్నించారు. ప్రభుత్వం సీబీఐ విచారణకు అంగీకరించకపోతే, తమ వద్ద ఉన్న ఆధారాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ అక్రమాలపై ప్రభుత్వం ఎందుకు స్వతంత్ర దర్యాప్తునకు వెనుకాడుతోందో ప్రజలు, అర్హులైన అభ్యర్థులు ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాయలసీమకు జలధారలు

**ఉమ్మడి చిత్తూరు జిల్లా పశ్చిమ ప్రాంతానికి జేజేఎం - అమరజీవి జలధారలు**

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో తాగు నీటి సమస్యకు పరిష్కారం**




**మంగళగిరి, సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**అత్యంత తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో చేపట్టిన తాగు నీటి ప్రాజెక్టుల పనులు వారాంతపు లక్ష్యాలు నిర్దేశించుకుని త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సూచించారు. ఏడాది చివరినాటికి పూర్తి చేయాల్సిన లక్ష్యాలను నెలవారీ, వారాల వారీగా విభజించుకుని, ఎప్పటికప్పుడు పూర్తికావాల్సిన పనులపై సమీక్షించుకోవాలని స్పష్టం చేశారు. తద్వారా వేగంగా నిర్మాణం పూర్తి చేసి, గడువులోపు ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధారల కింద రూ. 2,370 కోట్లతో చేపట్టిన చిత్తూరు మల్టీ విలేజ్ స్కీమ్ పనుల పురోగతిపై సమీక్షించారు. ప్రాజెక్టు నిర్మాణం, పైప్‌లైన్ నిర్మాణం కోసం వివిధ శాఖల నుంచి పొందాల్సిన అనుమతులు తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందాలి. ప్రతి గొంతు దాహార్తి తీరాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జల్ జీవన్ మిషన్ సంకల్పాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అమరజీవి జలధారలుగా ముందుకు తీసుకువెళ్తున్నారు. అత్యంత నీటి ఎద్దడి కలిగిన ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, 2024తో ముగిసిన జల్ జీవన్ మిషన్ గడువును 2028 వరకు పొడిగించారు. జల్ జీవన్ మిషన్ 2.0 కింద దాదాపు రూ. 26,000 కోట్ల విలువ చేసే తాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తున్నారు. అందులో మొదటి విడతగా రూ. 7,910 కోట్లతో ఐదు జిల్లాల పరిధిలో చేపట్టిన ఐదు మెగా వాటర్ గ్రిడ్ పథకాల్లో చిత్తూరు కూడా ఒకటి.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజలకు శాశ్వత తాగునీటి భద్రత కల్పించేందుకు జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార నిధులతో రూ. 2,370 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిష్ఠాత్మక తాగునీటి సరఫరా పనులు చేపట్టారు. గండికోట, వెలిగల్లు జలాశయాలను నీటి వనరులుగా వినియోగిస్తూ అమలవుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా మూడు నియోజకవర్గాల పరిధిలోని 18 మండలాల్లో ఉన్న 3,163 ఆవాసాలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించనున్నారు. సుమారు 25 లక్షల మంది ప్రజలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు.చిత్తూరు మల్టీ విలేజ్ తాగునీటి పథకానికి సంబంధించి గండికోట వద్ద నిర్మాణం చేపట్టిన ఒక ఇంటేక్ వెల్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. నాలుగు రా వాటర్ సంపులు నిర్మించాల్సి ఉండగా, అందులో మూడు పనులు శరవేగంగా సాగుతున్నాయి. గ్రౌండ్ లెవల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణం, గుర్రంకొండ వద్ద 75 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఒక నీటి శుద్ధి కేంద్రం, వెలిగల్లు వద్ద 26 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మరో నీటి శుద్ధి కేంద్రం నిర్మాణ దశలో ఉన్నాయి. ఏడు నీటి సంపులు, ఐదు ఓవర్‌హెడ్ ట్యాంకులు, 14 గ్రౌండ్ లెవల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు తదితర 167 పనులు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఇప్పటివరకు దాదాపు 130 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం కూడా పూర్తయ్యింది. జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధారల కింద పనుల్లో నాణ్యతా లోపాలు లేకుండా దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడేలా చేపట్టాలని కళ్యాణ్ సూచించారు.

# రాష్ట్రానికి మూడో ప్రత్యామ్నాయం

**మొదటిపేజీ తరువాయి**

ప్రత్యామ్నాయం ఎంతో అవసరమని, ఈ విషయాన్ని ప్రజలకు వివరిస్తానని ఆయన తెలిపారు. విజయవాడలో సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు ప్రజా సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని విజయసాయిరెడ్డి విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్ర రాజకీయం మొత్తం రెండు పార్టీల చుట్టూనే తిరుగుతోందని, వైసీపీ, టీడీపీల మధ్య ఫ్యాక్షన్ తరహా యుద్ధం జరుగుతోందని ఆరోపించారు. ఈ పార్టీలకు పోలీసులు కూడా మద్దతు ఇస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.టీడీపీ, వైసీపీలు ఫ్యాక్షన్ కుటుంబ రాజకీయ పార్టీలని విజయసాయిరెడ్డి అభివర్ణించారు. ఆరు కోట్ల ప్రజానీకం, రాష్ట్ర సంపదను ఏ పార్టీ దోచుకోవాలనే హక్కు కోసం ఈ రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రజలకు గోరంత, తమకు కొండంత" అన్నట్లుగా ఈ పార్టీల తీరు ఉందని, అందుకే రాష్ట్రానికి మరో రాజకీయ ప్రత్యామ్నాయం అవసరమని ఆయన నొక్కి చెప్పారు."అమరావతిని రాజధానిగా ఒప్పుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.. మనకు ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాష్ట్ర రాజధానిగా అంగీకరించి తీరాల్సిందే" అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించిన ఆయన... భవిష్యత్ కార్యాచరణపై మీడియాతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పి అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని.. ఏపీని రూ. 12 లక్షల కోట్ల అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకే తమ కొత్త పార్టీ ఉద్భవిస్తోందని స్పష్టం చేశారు.

# స్పీకర్‌పై ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు..

**మొదటిపేజీ తరువాయి**

ప్రసాద్ కూడా సభలోనే కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభాపతిపై అనుచిత భాషలో వ్యాఖ్యలు చేయడాన్ని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. స్పీకర్ పదవిని అవమానించడం ఒక్క వ్యక్తిని కించపరచడం కాదని అది మొత్తం శాసనసభ గౌరవానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు జరిగిన అవమానమన్నారు. ఇది తెలంగాణ చరిత్రలోనే చీకటి రోజుగా సీఎం అభివర్ణించారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడితో తక్షణమే రాజీనామా చేయించాలని, అవసరమైతే అతని పార్టీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాల్సిందిగా కోరారు.

శాసనసభలో జరిగిన ఈ ఘటనపై సీఎం తీవ్ర భావోద్వేగంతో మాట్లాడారు. "స్పీకర్ స్థానం రాజ్యాంగబద్ధమైన అత్యున్నత స్థానం.. సీఎం నుంచి సాధారణ సభ్యుడి వరకు ప్రతి ఒక్కరూ ఆ పదవిని గౌరవించాల్సిందే..స్పీకర్ మనసు గాయపడేలా, ఆయన కుటుంబాన్ని కించపరిచేలా మాట్లాడటం క్షమించరాని నేరం" అని వ్యాఖ్యానించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన సభాపతిని అవమానించిన అంశాన్ని తాను దళిత ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి మాట తప్పారని, మూడెకరాల భూమి హామీని అమలు చేయలేదని రేవంత్ విమర్శించారు. తొలి ప్రభుత్వంలోనే దళిత ఉపముఖ్యమంత్రిని బర్తరఫ్ చేశారని, నేరెళ్ల ఘటనలో దళితులపై దాడులు జరిగాయని ప్రస్తావించారు.ఇలాంటి ఘటనలు రాజకీయాలకు అతీతంగా ఖండించాలని రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం సంయమనం పాటిస్తే బలహీనతగా భావించవద్దన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను బెదిరింపులతో ప్రభావితం చేయాలనుకుంటే సహించబోమని స్పష్టం చేశారు. సభలో చర్చ అనంతరమే నిర్ణయాలు తీసుకుంటామన్నారు.ఘటనపై కఠిన సభా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దుర్మార్గపు పోకడలను రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఇలాంటివి కట్టడి చేయకపోతే సమాజం మనలను క్షమించరని, ఇలాంటి దుర్మార్గమైన తక్షణమే చర్యలు కట్టడి చేయాలన్నారు. ప్రతిపక్ష నేత పామ్ హౌస్‌లో ఉండి ప్రోత్సహిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇద్దరు మండలి సభ్యులు బూతులు మాట్లాడారన్నారు. తాతా మధు, నవీన్ మీద చర్యలు తీసుకోవాలని.. వీధుల్లో కొట్లాడినట్లు.. అసెంబ్లీ ముందు ప్రవర్తించారంటూ మండిపడ్డారు. అసెంబ్లీకి రాకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారని.

## ప్రతి ఒక్కరూ చనిపోయిన తర్వాత నేత్రదానం చేస్తే

# కళ్ళు లేని ఇద్దరికీ వెలుగు ఇవ్వవచ్చు

**పి.షేక్షావలి(కంటి వైద్య నిపుణులు)**



**పాములపాడు సెప్టెంబర్-7 రిపబ్లిక్ న్యూస్:-**
సోమవారము జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పాములపాడులోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వైద్యనిపుణులు పి.షేక్షావలి ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు పి.షేక్షావలి మాట్లాడుతూ విద్యార్థులకు నేత్రదానం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో నేత్రదానం ద్వారా మరణానంతరం ఇద్దరు అంధులకు చూపు కల్పించే అవకాశం ఉందని వైద్యులు వివరించారు. మరణించిన వ్యక్తి నుంచి వీలైనంతత్వరగా, సాధారణంగా ఆరు గంటల్లోపు కార్నియాను సేకరించడం ద్వారా చూపులేని వారికి వెలుగును అందించవచ్చని తెలిపారు.
నేత్రదానం చేయడం వల్ల దాత కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, నేత్రాలను సేకరించే ప్రక్రియ తక్కువ సమయంలోనే పూర్తవుతుందని చెప్పారు. వయస్సుతో సంబంధం లేకుండా అనేక సందర్భాల్లో నేత్రదానం చేయవచ్చని, ప్రజలు అపోహలను వీడి నేత్రదానానికి ముందుకు రావాలని వైద్యులు సూచించారు. కంటి చూపు కోల్పోయిన వారికి చనిపోయిన కళ్ళు దానం చేయడం వలన మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహనపెంచుకుని, తమ కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా నేత్రదానం ప్రాధాన్యత గురించి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ ఈవి.నాగలక్ష్మి దేవి, సిహెచ్ఓ జి.అన్నమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ జి.మల్లికార్జున, హెల్త్ సూపర్వైజర్ లు ఏం.మద్దయ్య, పద్మావతి, ఫార్మసిస్టు మూసా సలాం, ఎంఎన్ఓ లు ఎన్.శాలు భాష, సి.హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ జి.నారాయణ దాసు, ల్యాబ్ టెక్నీషియన్ పి.నాగేశ్వరరావు, అటెండర్ ఎన్.పుల్లయ్య, పాఠశాల హెచ్ఎం ఎన్.శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ కలబండి.రాజశేఖర్, హైమావతి, శారద, మనోరంజని, స్వామి శేఖర్, సుబ్బనాయక్ రాంప్రసాద్, నజీర్ భాష, శ్రీనివాసులు, ఖాజా హుస్సేన్, ద్రాక్షాయని బాయి, సుహాసిని, చిన్న భారతి, శివ నాగలక్ష్మి, జయలత, విజయబాబు, ఏ.సుధాకర్, మల్లిక, రవీంద్ర నాయుడు, రమణి బాయి, మురళి రంగారెడ్డి, రామకృష్ణ, భవిత పాఠశాల ఉపాధ్యాయులు శంషుద్దీన్, రామమూర్తి, పిహెచ్సి ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా అంతర్గత హ్యాకథాన్ 2026




**పాణ్యం ప్రతినిధి.సెప్టెంబర్ 07, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల అటానమస్. నంద్యాలలో "స్మార్ట్ ఇండియా అంతర్గత హ్యాకథాన్ 2026" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్ఈసీ ఐఈఈఈ విద్యార్థి విభాగం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విద్యార్థులు పరిశ్రమలు మరియు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు వినూత్నమైన సాంకేతిక పరిష్కారాలను రూపొందించాలని సూచించారు.అనంతరం ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. వై. మల్లికార్జునరావు మాట్లాడుతూ, హ్యాకథాన్ల ద్వారా విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు, బృంద స్ఫూర్తి మరియు ఆచరణాత్మక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.
ఈసీఈ విభాగం సమన్వయకర్త డా. ఎన్. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ప్రాజెక్టులుగా అభివృద్ధి చేసి, వాస్తవ సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను అందించాలని సూచించారు.ఈ హ్యాకథాన్‌లో స్మార్ట్ ఆటోమేషన్, స్మార్ట్ వాహనాలు, రోబోటిక్స్, వ్యవసాయం, ఆరోగ్య సాంకేతికత, సుస్థిర ఇంధనం, సైబర్ భద్రత, స్మార్ట్ విద్య, విపత్తు నిర్వహణ తదితర అంశాలపై విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటిని వృధా చేయొద్దు

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విజ్ఞప్తి



**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ నియోజకవర్గ రైతులు, ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వెలుగోడు నుంచి తెలుగు గంగ కాల్వకు నీటిని విడుదల చేసేలా సంబంధిత మంత్రి తో, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరిగింది ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.ప్రస్తుతం వర్షాలు తక్కువగా ఉండటంతో నీటి లభ్యత కూడా పరిమితంగా ఉంది. అందుకే ఈ నీటిని రైతులు అత్యంత బాధ్యతగా వినియోగించాలని కోరుతున్నాను.ముందుగా తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. గ్రామాల్లోని చెరువులు, కుంటలు, తాగునీటి వనరులనునింపుకోవడానికి ఈనీటినివినియోగించుకోవాలి. తాగునీటిఅవసరాలు తీరిన తర్వాతే ఇతర అవసరాల గురించి ఆలోచించాలి.ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిని వృథాచేయకుండా,అవసరానికి మించి సాగునీటికి వినియోగించకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలి. మనకు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా ఉపయోగించుకుంటేనే రాబోయే రోజుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడగలం.రైతన్నలందరూ ప్రభుత్వానికి సహకరించి, నీటిని వృథా చేయకుండా బాధ్యతగావినియోగించాలనిమనస్ఫూర్తిగాకోరుతున్నాను.ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడమే మన మొదటి ప్రాధాన్యత. రైతుల సహకారంతో ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా కృషి చేస్తాను అని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.

# ఏపీ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కర్నూలు రేంజ్ పోలీసుల సత్తా

### 86 పతకాలతో ఘన విజయం.. మహిళల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 7)**
ఏపీ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కర్నూలు రేంజ్ పోలీసు క్రీడాకారులు సత్తా చాటారు. గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో సెప్టెంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కర్నూలు రేంజ్‌కు చెందిన క్రీడాకారులు ఏకంగా 86 పతకాలు సాధించి సత్తా చాటారు. ఇందులో 26 బంగారు, 32 వెండి, 28 కాంస్య పతకాలు ఉన్నాయి.
కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన మొత్తం 54 మంది పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ క్రీడాంశాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. అథ్లెటిక్స్, వెయిట్‌లిఫ్టింగ్, త్రోబాల్, టెన్నిస్ తదితర క్రీడాంశాల్లో పతకాలు సాధించారు.
మహిళల విభాగంలో మార్షల్ ఆర్ట్స్, రెజ్లింగ్, ఆర్మ్ రెజ్లింగ్ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కర్నూలు రేంజ్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. పురుషుల విభాగంలో మార్షల్ ఆర్ట్స్‌లో రెండో స్థానంలో నిలిచింది.
అదేవిధంగా సైంటిఫిక్ ఎయిడ్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్ అండ్ క్రిమినాలజీ డ్యూటీ మీట్ విభాగంలో కర్నూలు రేంజ్‌కు చెందిన ఓ ఇన్‌స్పెక్టర్ ప్రథమ బహుమతి సాధించారు.
ఈ సందర్భంగా సోమవారం కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాలయంలో పతకాలు సాధించిన క్రీడాకారులను కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ అభినందించారు. క్రీడలు పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని ఆయన తెలిపారు.
కర్నూలు రేంజ్‌కు మంచి పేరు తీసుకువచ్చిన పోలీసు క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని డీఐజీ ఆకాంక్షించారు.
కార్యక్రమంలో కర్నూలు ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణ మోహన్, నంద్యాల ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీసు క్రీడాకారులు పాల్గొన్నారు.

## బండి ఆత్మకూరు కరువు మండలంగా ప్రకటించాలి

### ధర్నా చేపట్టిన ప్రజాసంఘాలు



**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 7 ,(రిపబ్లిక్ న్యూస్):-**
బండి ఆత్మకూరు మండలంను కరువు మండలంగా ప్రకటించాలని మండలంలోని ప్రజా సంఘాల నాయకులు రైతులతో కలిసి నిరసన చేపట్టారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రుడు, జిల్లా నాయకుడు సురేష్, మండల నాయకుడు సుధాకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్, సిఐటియు జిల్లా నాయకుడు రత్నమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు రామచంద్రుడులు మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు సాగు చేయలేని దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. మండలంలో సాగు భూములు 34 వేల ఎకరాలు ఉన్నాయన్నారు. అయితే బోరు బావులు, నీటి సదుపాయం ఉన్న ప్రాంతాల్లో మాత్రమే రైతులు అరకొరగా సాగు చేయడం జరిగిందన్నారు. మండలంలో సగటున 53 శాతం సాధారణ వర్షపాతం కూడా లేకపోవడంతో రైతులు సాగుచేసిన వరి,మొక్కజొన్న,మినుము, పత్తి వంటి పంటలు సాగునీరు అందక వేసిన పంటలు ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రజాసంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు ఎకరాకు సుమారు 20 వేలకు పైగా పెట్టుబడి పెట్టి నష్టపోయారని తెలిపారు. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు తెలుగు గంగ, కేసీ కెనాల్ సాగునీరు ఉన్న త్రాగునీటికే ప్రాధాన్యత ఇస్తున్నామన్న ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి సాగునీరైనా అందించాలన్నారు. లేకపోతే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు బ్యాంకు రుణాలు రద్దు చేసి, ఉచిత పంటల బీమా అమలు చేసి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వేలాది ఎకరాలు కౌలుకు తీసుకొని పంటలు పండించే కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని ఆరుతడి పంటలు వేసుకునే రైతులకు ఉచితంగా విత్తనాలు ఎరువులు పంపిణీ చేయాలన్నారు. అలాగే వ్యవసాయ కూలీలకు అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కల్పించి కరువు కూపన్లు ఇవ్వాలని నిత్యవసర వస్తువులు ఉచితంగా అందించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పద్మావతికి అందజేశారు. ఈకార్యక్రమంలో రైతులు తిమ్మయ్య, రమణ, దాసు, దరగయ్యా తదితరులు పాల్గొన్నారు.

# చిన్న విగ్రహాలతో వినాయక చవితి జరుపుకుందాం

**తాగునీటికి తొలి ప్రాధాన్యత.. నిమజ్జనానికి నీటిని విడుదల చేయలేం**
**11.5 అడుగుల మట్టి విగ్రహాలతో పూజలు..**
**బకెట్లు, టబ్బుల్లోనే స్థానిక నిమజ్జనం**
**పెద్ద విగ్రహాల భద్రతకు ఐదు ప్రత్యేక మైదానాలు**
**: కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 7)**
ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి లభ్యత తగ్గిన నేపథ్యంలో ఈ ఏడాది వినాయక చవితి పండుగను చిన్న మట్టి విగ్రహాలతో నిర్వహించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలోని సుమారు ఏడు లక్షల మంది ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని వినాయక నిమజ్జనానికి వినియోగించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో మున్సిపల్, జలవనరుల శాఖ అధికారులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. కేసీ కెనాల్‌లోని వినాయక ఘాట్‌కు నిమజ్జనం కోసం నీటిని విడుదల చేసే అవకాశం లేదన్నారు. సుంకేసుల, గాజులదిన్నె తదితర జలాశయాల్లో అదనపు నీటి లభ్యత లేదని తెలిపారు.
ప్రస్తుతం గాజులదిన్నె ప్రాజెక్టులో సుమారు 1.561 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని, రోజుకు 4045 క్యూసెక్కుల చొప్పున నీటిని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు సరఫరా చేస్తూ తాగునీటి అవసరాలకు వినియోగిస్తే నవంబర్ వరకు మాత్రమే సరిపోయే అవకాశం ఉందని వివరించారు. అక్టోబర్‌లో తుంగభద్ర జలాశయం నుంచి సుంకేసులకు నీటిని విడుదల చేయించేందుకు అవసరమైన నీటి కోటాను కోరే వరకు అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.
హంద్రీ-నీవా ప్రధాన కాలువలో ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత కూడా ఈ నెల 21వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత నీరు అందుబాటులో ఉండే అవకాశం లేకపోవడంతో అక్కడ కూడా వినాయక నిమజ్జనం నిర్వహించడం సాధ్యం కాదన్నారు.
ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు 1 నుంచి 1.5 అడుగుల లోపు చిన్న మట్టి విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించి పూజించాలని కమిషనర్ సూచించారు. పూజల అనంతరం బకెట్లు, టబ్బుల్లోనే స్థానికంగా నిమజ్జనం చేసుకోవాలని కోరారు. పెద్ద విగ్రహాలను ఆర్డర్ చేయకుండా ఉండాలని, ఇప్పటికే ఆర్డర్ ఇచ్చిన వారు వీలైతే రద్దు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఇప్పటికే పెద్ద విగ్రహాలను తెచ్చుకున్న వారి కోసం వాటిని నిమజ్జనం చేయకుండా భద్రపరచుకునేందుకు ఐదు ప్రత్యేక మైదానాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. సుంకేసుల రోడ్డులో రైల్వే పట్టాల పక్కన, ఎంఆర్సీ ఫంక్షన్ హాల్ పక్కన, వెంకటరమణ కాలనీలోని పర్యాటక హోటల్ వెనుక, ఏ.క్యాంపు, జోహరాపురం ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలను ఇందుకోసం గుర్తించినట్లు చెప్పారు. పెద్ద విగ్రహాలను వచ్చే ఏడాది వరకు భద్రపరచుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.
అయితే వినాయకుడి ఆశీస్సులతో పండుగలోపు సమృద్ధిగా వర్షాలు కురిస్తే, వర్షపు నీటిని వినాయక ఘాట్ వద్ద నిల్వ చేసేందుకు అడ్డుకట్ట నిర్మిస్తున్నామని కమిషనర్ తెలిపారు. తగినంత నీరు లభిస్తే నిమజ్జన ఏర్పాట్లపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.
తాగునీటి అవసరాలే అత్యంత ప్రాధాన్యమైనవని, అందుబాటులో ఉన్న నీటిని ప్రజల తాగునీటి అవసరాల కోసం కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చల్లా ఓబులేసు అన్నారు. నగర ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని నగరపాలక సంస్థ, జలవనరుల శాఖకు సహకరించాలని కోరారు.సమావేశంలో నగరపాలక ఎస్ఈ రమణమూర్తి, నీటిపారుదల శాఖ కర్నూలు సర్కిల్ ఎస్ఈ జి. శైలేశ్వర్, హంద్రీ-నీవా సర్కిల్-1 ఎస్ఈ రాజన్ బాబు, హంద్రీ-నీవా డివిజన్-2 ఈఈ ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 12వ తేదీ న నంద్యాల లో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

### -12 వివిధ వయసు కేటగిరీలలో వేరు వేరు గా పోటీలు

### . వేదిక: టెక్కే లో ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు

**నంద్యాల సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఎన్ ఆర్ జి చెస్ అకాడమీ నిర్వహణలో ఈనెల 12వ తేదీన నంద్యాల టెక్కే లో ఉన్న నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నామని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోటీలు 12 వివిధ వయసు విభాగాల్లో వేరువేరుగా జరుగుతాయని తెలిపారు. టోర్నమెంట్ కోఆర్డినేటర్స్ గా నెరవాటి స్కూల్ డైరెక్టర్ & కరస్పాండెంట్ ఆనందగుప్తా, కృష్ణ సాయి రోహిత్ లు వ్యవహరిస్తారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ఒక్కొక్క క్యాటగిరి లో 10 ప్రైజ్ ల చొప్పున మొత్తం 120 ప్రైజ్ లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న చెస్ క్రీడాకారులు ఏపీ చెస్ వెబ్సైట్ ద్వారా ఈనెల 09 వ తేదీ సాయంత్రం లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9010451585, 9573661799 నెంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

# మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించండి

### పీఓపీ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలనే వినియోగించాలి: కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 7)**
వినాయక చవితి పండుగను పర్యావరణానికి హాని కలిగించకుండా జరుపుకోవాలని, మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పిలుపునిచ్చారు.కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో "మట్టి వినాయకుణ్ణి పూజిద్దాంపర్యావరణాన్ని రక్షిద్దాం, కాలుష్య రహిత వినాయక చవితి" అనే నినాదంతో రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను వినియోగించాలని ప్రజలను కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ)తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు, పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు.
పీఓపీ విగ్రహాల తయారీలో ఉపయోగించే జిప్సం, సల్ఫర్, మెగ్నీషియం, సీసం వంటి రసాయనాలు ప్రమాదకరమైనవని, ఇవి నీటిలో త్వరగా కరగకపోవడంతో పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. వీటి ప్రభావం మనుషులతో పాటు మొక్కలు, జంతువులపైనా ఉంటుందని పేర్కొన్నారు.అందువల్ల పీఓపీ విగ్రహాలను నిరాకరించి, సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కాలుష్య రహితంగా వినాయక చవితిని జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డీఆర్వో సి. వెంకట నారాయణమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/67888



## మహిళల సహజ ఉత్పత్తులకు మార్కెటింగ్ వేదికగా

# ‘వనస్య ది ఎక్స్‌పీరియన్స్ సెంటర్’

**మహిళల జీవనోపాధి, జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం**

**ప్రజలు సెంటర్‌ను సందర్శించి మహిళల ఉత్పత్తులను ప్రోత్సహించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**










**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 07 (రిపబ్లిక్ న్యూస్)**

మహిళలు, గిరిజన మహిళలు తయారు చేస్తున్న సహజసిద్ధమైన ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయం కల్పించి, వారి జీవనోపాధిని బలోపేతం చేయడంతో పాటు జీవన ప్రమాణాలను మెరుగుపరచే లక్ష్యంతో ‘వనస్య ది ఎక్స్‌పీరియన్స్ సెంటర్’ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన ‘వనస్య ది ఎక్స్‌పీరియన్స్ సెంటర్’ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, అన్ని శాఖల జిల్లాధికారులు, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, స్థానిక ప్రజలు చేపడుతున్న వివిధ జీవనోపాధి కార్యకలాపాలను ప్రోత్సహించి, వారికి స్థిరమైన ఆదాయ అవకాశాలు కల్పించేందుకు వనస్య కేంద్రం ఒక సమర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలో స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులకు ప్రత్యేక మార్కెటింగ్ వేదికలు ఏర్పాటు చేస్తే మహిళా సంఘాలు, చిన్నతరహా ఉత్పత్తిదారులు, గిరిజన మహిళలు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతారనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన మార్గదర్శకాల మేరకు ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వనస్య సెంటర్‌లో డి ఆర్ డి ఎ, మెప్మా, చేనేత, హార్టికల్చర్, ఎమ్మెస్ ఎం ఇ, అటవీ శాఖల ఆధ్వర్యంలో మహిళా సంఘాలు, గిరిజన మహిళలు మరియు స్థానిక ఉత్పత్తిదారులు తయారు చేసిన వివిధ రకాల సహజసిద్ధమైన ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచడంతో పాటు విక్రయాలకు అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ వివరించారు. ప్రజలు నేరుగా సెంటర్‌ను సందర్శించి తమకు నచ్చిన ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చని, వ్యక్తిగత కొనుగోళ్లతో పాటు అవసరమైన వారు బల్క్ ఆర్డర్లు కూడా ఇవ్వవచ్చని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతను పెంపొందించడంలో భాగంగా ‘వన్ ఫ్యామిలీ – వన్ ఎంటర్‌ప్రెన్యూర్’ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒక మహిళ వ్యాపారవేత్తగా, పారిశ్రామికవేత్తగా ఎదిగి స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కేంద్రం నిర్మాణానికి సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సి ఎస్సార్ నిధుల ద్వారా ఆర్థిక సహకారం అందించిందని, సూచించిన స్వచ్ఛంద సంస్థ సహకారంతో పర్యావరణహితమైన వెదురు నిర్మాణంలో సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మహిళలు, గిరిజన మహిళలు తయారు చేస్తున్న సహజసిద్ధమైన ఉత్పత్తులకు ప్రజలు ఆదరణ కల్పించి, వాటిని కొనుగోలు చేయడం ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుదలకు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరూ వనస్య ది ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించి, అక్కడ ప్రదర్శిస్తున్న ఉత్పత్తులను పరిశీలించి, మహిళా ఉత్పత్తిదారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్మాణానికి సహకరించిన ఎస్ ఈ ఈసీఐ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వినయ్ తదితరులకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

## లింగ నిర్ధారణ పరీక్షలపై కఠిన చర్యలు

**గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం..**

**స్కానింగ్ కేంద్రాలపై నిరంతర నిఘా ఉంచాలి -జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 7)**

జిల్లాలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టేందుకు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు ముందు, తర్వాత నిర్వహించే పరీక్షల నియంత్రణ చట్టాన్ని (పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం) పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వైద్యాధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణకు సంబంధించిన జిల్లా స్థాయి బహుళ సభ్యుల సముచిత అధికార కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. చట్ట నిబంధనలను ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు.జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలపై నిరంతరం నిఘా ఉంచాలని, చట్ట నిబంధనలను పక్కాగా అమలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశంలో స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లు, పునరుద్ధరణకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. జిల్లాలో 12 కొత్త స్కానింగ్ కేంద్రాల నమోదుకు, నాలుగు స్కానింగ్ కేంద్రాల నమోదు పునరుద్ధరణకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో మూడు స్కానింగ్ కేంద్రాలకు ఆమోదం తెలపగా, ఒక స్కానింగ్ కేంద్రం నమోదును రద్దు చేసేందుకు ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో 7వ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మి రాజ్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కామేశ్వర ప్రసాద్, జిల్లా కుష్ఠు, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డా. ఎల్. భాస్కర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా. బాలమద్దయ్య, ఎస్ఓ హేమసుందరం, డిప్యూటీ డెమో షఫీ ఉన్నిష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించాలి

**పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌లో అన్ని శాఖలు అగ్రస్థానంలో నిలవాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 7)**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సానుకూల అభిప్రాయం మరింత పెంపొందించేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. ప్రజలకు అందుతున్న ప్రతి ప్రభుత్వ సేవలో నాణ్యత, వేగం, పారదర్శకత పెంచి, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌లో అన్ని శాఖలు అగ్రస్థానంలో నిలిచేలా పనిచేయాలని సూచించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, కీలక పనితీరు సూచికలు (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) తదితర అంశాలపై కలెక్టర్ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాలు, వాటిపై ఇప్పటివరకు చేపట్టిన చర్యలకు సంబంధించిన కార్యాచరణ నివేదికను సిద్ధం చేసుకుని రావాలని అధికారులను ఆదేశించారు.





### మాతృ మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు

జిల్లాలో మాతృ మరణాలను నివారించేందుకు వైద్య అధికారులు మరింత సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. నమోదైన ప్రతి మాతృ మరణానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పూర్తిగా విశ్లేషించి, నివారించదగిన మరణాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భిణీల్లో తీవ్ర రక్తహీనత, అధిక రక్తపోటు వంటి సమస్యలను ముందుగానే గుర్తించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షించి, అవసరమైన వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని సూచించారు.

### రోడ్ల పనులు గడువులోగా పూర్తి చేయాలి

జిల్లాలో రోడ్ల పునరుద్ధరణకు మంజూరైన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

### సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల అమలుపై ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని మరింత పెంచి జిల్లా ర్యాంకును గణనీయంగా మెరుగుపరచాలని డీఆర్‌డీఏ పీడీని ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు సిబ్బంది హాజరు, పారిశుధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వసతి గృహాల్లో కామాటీలు, వంట సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

### తాగునీటి సరఫరా మెరుగుపరచాలి

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పనితీరును మరింత మెరుగుపరిచి రాష్ట్రస్థాయిలో జిల్లా ర్యాంకును పెంచాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

### దీపం2, రేషన్ సేవలపై నిఘా

దీపం2 పథకానికి సంబంధించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, పేలవమైన పనితీరు కనబరుస్తున్న ఎల్‌పీజీ ఏజెన్సీలను గుర్తించి చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. డెలివరీ బాయ్స్ ప్రవర్తనపై వస్తున్న ఫిర్యాదులను కూడా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

రేషన్ సరుకుల పంపిణీ, వాటి నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై తప్పిదాలు రుజువైతే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ఐసీడీఎస్ సేవల నాణ్యత పెంచాలి

ఐసీడీఎస్ పరిధిలో గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న ఇంటికి తీసుకెళ్లే పోషకాహార సేవలను మరింత మెరుగ్గా అందించాలని సూచించారు. ఆరు నెలల నుంచి 36 నెలల పిల్లలు, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అందుతున్న సేవల్లో నాణ్యత పెంచాలని ఆదేశించారు.

సర్వే శాఖలో ప్రజల నుంచి సానుకూల స్పందన పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ఆర్టీవో పరిధిలో వాహన్ సేవ, పన్నుల విభాగం, సారథి సేవల్లో ప్రజల నుంచి సానుకూల స్పందన పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.

### ఆర్టీసీ సేవల్లో మరింత మెరుగైన పనితీరు

బస్సుల సమయపాలన, సిబ్బంది ప్రవర్తన, ప్రయాణికుల భద్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న ర్యాంకును మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎంను సూచించారు.

స్వయం సహాయక సంఘాల పనితీరును మరింత మెరుగుపరచాలని, సభ్యుల భాగస్వామ్యం, సమావేశాల నిర్వహణ, రికార్డుల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని డీఆర్‌డీఏ పీడీని ఆదేశించారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో స్పందన వేగవంతం చేయాలి

రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్లను ఆలస్యంగా అందించడం, ప్రజలకు సకాలంలో స్పందించకపోవడం వంటి అంశాలు ఎక్కడైనా గుర్తిస్తే నోటీసులు, మెమోలు జారీ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ అధికారిని ఆదేశించారు.

గ్రామాల్లో వీధి దీపాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అనే అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేలా కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని డీపీఓను సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచి ర్యాంకులను పెంచేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీసీహెచ్ఎస్‌ను ఆదేశించారు.

### అన్ని శాఖలు ‘ఏ ప్లస్’ గ్రేడ్ సాధించాలి

కీలక పనితీరు సూచికల లక్ష్యాల సాధనలో అన్ని శాఖలు తమకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి ‘ఏ ప్లస్’ గ్రేడ్ సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తాగునీటి సమస్యలు, రోడ్ల సమస్యలు, ఏపీఎంఎస్ఐడీసీ భవన నిర్మాణాలు, శాఖల వారీగా ఉన్న ఇతర సమస్యలను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సమస్యలను రానున్న కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో సీపీఓ భారతి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పీడీ నరసింహారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రావు, మెప్మా పీడీ శ్రీనివాసులు, డీపీఓ భాస్కర్, డీఎంహెచ్ఓ డా. కామేశ్వర ప్రసాద్, డీసీహెచ్ఎస్ డా. జబ్బుల్లా, గనుల శాఖ డీడీ నాగిని, డీటీసీ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ 340సి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో పల్సర్ బైక్ పై వెళుతున్న కంబాలపల్లె గ్రామ గొల్ల.జయకృష్ణ మృతి

**పాములపాడు సెప్టెంబర్-7 రిపబ్లిక్ న్యూస్:**-పాములపాడు మండలంలోని, కంబాలపల్లి గ్రామ సమీపంలో నేషనల్ హైవే 340సి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో గొల్ల జయకృష్ణ (26) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కర్నూలు వైపు నుండి ఆత్మకూరు వైపు వెళ్తున్న ట్రైలర్ పంచర్ కావడంతో ప్రక్కకు ఆపుకుంటున్న సమయంలో పాములపాడు వైపు నుండి కంబాలపల్లి గ్రామానికి చెందిన జయకృష్ణ పల్సర్ బైక్ పై వెళుతుండగా అదుపుతప్పి (లారీ)ట్రైలర్ కు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలు కావడం జరిగింది. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, జయకృష్ణ మృతి చెందినట్లు డాక్టర్ వెల్లడించారు. ఈ ఘటనపై పాములపాడు ఎస్సై పి.తిరుపాలు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సంఘటనతో కంబాలపల్లి గ్రామంలో, కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.






## గిరిజన వృద్ధురాలిపై దురుసు వైఖరి -చీరాల సీఐపై చర్యలు తీసుకోవాలి

**న్యాయం చేయకపోతే బాపట్ల పోలీస్‌స్టేషన్ ముట్టడిస్తాం -వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్**

**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):**

గిరిజన వృద్ధురాలి పట్ల చీరాల సీఐ శశికుమార్ దురుసుగా వ్యవహరించిన తీరు చాలా బాధాకరమని వైయస్ఆర్సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా బాధితురాలికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనుల రక్షణలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంనిర్వహించారు.

**సీఐ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

ఈ సందర్భంగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ చీరాల రాంనగర్‌లో సుమారు 60 ఏళ్ల గిరిజన వృద్ధురాలి పట్ల సీఐ వ్యవహరించిన తీరు బాధాకరం అన్నారు. గిరిజనులకు అండగా నిలవాల్సిన పోలీసులే బాధితుల పట్ల దురుసుగా వ్యవహరించడం ఆందోళన కలిగించే విషయమన్నారు. వృద్ధురాలిపై జరిగిన ఘటనపై రాష్ట్ర హోంమంత్రి తక్షణమే స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించాలని కోరారు.చీరాల ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలన్నారు. అనంతరం బాధిత గిరిజన వృద్ధురాలికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐ శశికుమార్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన మహిళలు, వృద్ధులపై అన్యాయం జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.




**వృద్ధురాలికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం**

ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు గజ్జల శివయ్య మాట్లాడుతూ వృద్ధురాలితో పోలీసు అధికారి వ్యవహరించిన తీరుపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు బాధితులతో గౌరవంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకుని గిరిజన మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గిరిజనుల హక్కులు, భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని గజ్జల శివయ్య స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోకపోతే బాపట్ల పోలీస్‌స్టేషన్ ముట్టడి చేపడతామని తెలిపారు. గిరిజన వృద్ధురాలికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.సమావేశంలో వైఎస్సార్‌సీపీ సిటీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జల సురేష్‌బాబు, ఎస్. శోభాబాయి తదితరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లి వినాయక చవితి ఉత్సవాలకు రూ. 1,00,116ల విరాళ అందించిన మిద్దింటి కిషోర్



**చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 07 రిపబ్లిక్ న్యూస్**

స్థానిక శివాలయం వద్ద ప్రతి సంవత్సరం రాజకీయాలకు అతీతంగా నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ యథావిధిగా తన వంతు ఆర్థిక సాయాన్ని అందించారు. ఉత్సవాల నిర్వహణ కోసం రూ. 1,00,116లు నగదును ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ, ఎలాంటి రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా ఊరందరూ కలిసికట్టుగా ఈ గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. చౌడేపల్లి ప్రజలందరిపై విఘ్ననాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సవాలకు ప్రతి ఏటా అండగా నిలుస్తున్న మిద్దింటి కిషోర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## గణేష్ ఉత్సవ నిర్వహణ పై అఖిలపక్షా లతో శాంతి సమావేశం.

**ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించండి. -ఆళ్లగడ్డ పట్టణ సీఐ నాగరాజారావు**



**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్**

ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ నందు అఖిలపక్షాలతో శాంతి సమావేశం పట్టణ సీ ఐ. జి. నాగరాజారావు నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 18 వ తేదీ వరకు నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని. పట్టణంలో ఇంతవరకు ఉత్సవాలలో ఎలాంటి ఘర్షణలు జరగలేదని ఈసారి కూడా కులమతాలకతీతంగా ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తే పోలీసు వారు తమ పని తాము నిర్వహిస్తామని హెచ్చరించారు.అలాగే మండ పాల వద్ద రాత్రివేళ కొంతమంది ఉండి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు త్వరగా నిమజ్జనం జరిగేటట్లు కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. పిల్లలను వృద్ధులను నిమజ్జనా ప్రాంతానికి రాకుండా చూడాలన్నారు. నిమజ్జనాన్ని ఏ ఏ ప్రాంతాల్లో చేస్తారో వాటిని మాకు తెలియజేయాలని అచ్చట తగిన పోలీసు భద్రతను ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ ఎస్సై చిన్న పీరయ్య, రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ డీజే లు నిర్వహించరాదని పెద్ద శబ్దాలతో మైకులు పెట్టరాదు అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే కమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు. కాబట్టి అందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ఆవుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాలు లేనందువల్ల నిమజ్జనానికి ఇబ్బందిగా ఉంటుందని పరిస్థితులను బట్టి ఏర్పాట్లను చేసుకోవలసి ఉంటుందన్నారు. పోలీసు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, మరియు తెలుగు లెక్చరర్ మహేశ్వర్ రెడ్డి, గురువయ్య, గ్యాస్ పుల్లయ్య, ముస్లిం సోదరులు అమీర్ భాష బీరువాల భాష , పాస్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# నిజాయితీగా వార్తలు రాస్తే అక్రమ అరెస్టులు చేస్తారా

### ఐన్యూస్ రిపోర్టర్ల అరెస్ట్ పై ఏపీడబ్ల్యూజేఎఫ్ తీవ్ర ఆగ్రహం

### నగరం నడిబొడ్డున నల్ల రిబ్బన్లు కట్టుకుని.. గాంధీ విగ్రహం వద్ద నిరసన

### ఐన్యూస్ ప్రతినిధులను విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తాం : ఏపీడబ్ల్యూజేఎఫ్ హెచ్చరిక







**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 07, (రిపబ్లిక్ న్యూస్):**

నిజాయితీగా సమాజంలో జరుగుతున్న అంశాలపై వార్తలు రాసే జర్నలిస్టులను అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేస్తారా అంటూ ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపటి రామాంజినేయులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు**

నంద్యాలలో ఐన్యూస్ ప్రతినిధుల అక్రమ అరెస్టులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనంతపురం నడిబొడ్డున గాంధీ విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీ బి జె ఏ) నాయకులు, ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ సాకే హరి, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**ఐన్యూస్ ప్రతినిధులకు మేము అండగా ఉంటాం**

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు, శివ ప్రకాష్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో మంత్రి ఫరూక్ కుమారుల మీద ఐన్యూస్ లోగుట్టులో ప్రసారం చేసిన కథనాలు సంచలనం సృష్టించాయన్నారు. వీటిపై సామాన్య ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తూ.. వాస్తవాలు చెప్పారని అంటుంటే మంత్రి, ఆయన కుమారులకు నచ్చలేదన్నారు. అందుకే అర్ధరాత్రి ఇద్దరు జర్నలిస్టులను అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. అసలు ఐన్యూస్ ప్రతినిధులేమైనా తీవ్రవాదులా అంటూ నిలదీశారు. ఐన్యూస్ ప్రసారం చేసిన కథనాలపై అభ్యంతరాలు ఉంటే ఖండించవచ్చని.. లేదా పరువుకు భంగం కల్గితే చట్టపరంగా వెళ్లవచ్చు కానీ.. ఇలాంటి అక్రమంగా అరెస్టులు చేయిస్తారా అంటూ ధ్వజమెత్తారు. వెంటనే పోలీసులతో పాటు మంత్రి కుమారులు జర్నలిస్టులకు క్షమాపణ చెప్పి వారిని విడుదల చేయాలన్నారు. లేదంటే ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడుతుందన్నారు. నిజాయితీగా వార్తలు రాసిన ఐన్యూస్ ప్రతినిధులకు మేము అండగా ఉంటామని స్పష్టం చేశారు.

**పోలీసులు కూడా కొమ్ము కాయడం సరైనది కాదు**

ఎస్సీ ఎస్టీ జేఏసీ సాకే హరి మాట్లాడుతూ ఐ న్యూస్ ఏ రాజకీయ పార్టీకి కొమ్ము కాకుండా నిజాయితీగా వార్తలు ప్రసారం చేస్తోందన్నారు. ఇలా నిజాయితీగా వ్యవహరిస్తున్న జర్నలిస్టుల మీద కూడా కూటమి ప్రభుత్వం కొందరు నాయకులు కక్ష సాధింపులకు పాల్పడుతున్నారన్నారు. దీనికి పోలీసులు కూడా కొమ్ము కాయడం సరైనది కాదన్నారు. వెంటనే అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేపటి రామాంజనేయులు, శివ ప్రకాష్, రాష్ట్ర నాయకులు షఫీ, ప్రచార కార్యదర్శి అమర్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, ఆర్కే సూర్య, ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్ర ప్రదేశ్ మీడియం స్మాల్ డైలీ అండ్ పీరియాడికల్ జర్నలిస్టుల అసోసియేషన్ ఉద్దండం చంద్రశేఖర్, శ్రీరాములు, వెటర్నరీ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాబ్జాన్, ఎపిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు కేశవ, ఉపేంద్ర, పలువురు పత్రికల విలేకరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే బీజేపీ లక్ష్యం

### జిల్లా కార్యవర్గ సమావేశంలో పార్టీ నేతల పిలుపు







**అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):**

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ అనంతపురం జిల్లాలో భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు, సాగు,తాగునీటి సమస్యలు, రైతుల ఇబ్బందులు, విద్య, వైద్యం, ఉపాధి తదితర అంశాలపై ప్రజల పక్షాన పోరాటాలు చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు.

**సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా కృషి చేయాలి**

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన అనంతపురం నగరంలోని జీఆర్ గార్డెన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకల్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జిల్లాలో పార్టీ పరిస్థితి, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో పార్టీని బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని నాయకులు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**విద్య, వైద్యం, ఉపాధి అంశాలపై ఉద్యమాలు చేపట్టాలి**

అనంతపురం జిల్లాలో కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగునీరు, తాగునీటి కొరతపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక అంశాలపై ప్రజల నుంచి వచ్చే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పార్టీ తరఫున ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించారు. పార్టీ నాయకత్వం ఇచ్చే కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేస్తూ బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి**

గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేస్తేనే సంస్థాగతంగా మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీదేవి, సీనియర్ నాయకులు రత్నమయ్య, జగన్మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు మారుతి గోవింద్‌ప్రసాద్, నాగరాజు, ఈశ్వర్‌ప్రసాద్, దేవరాజు, సత్యనారాయణరెడ్డి, హీరోజీరావు, ఆదినారాయణ, పొన్నారుస్వామి, జిల్లా కార్యదర్శులు నారాయణరెడ్డి, అరుణారెడ్డి, మల్లిక, చైతన్యకిషోర్, నాగేంద్ర, అయ్యన్న, భీమాశేఖర్, వివిధ మోర్చాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక మండపాల నిర్వాహకులు సమావేశానికి హాజరుకావాలి -గుత్తి సీఐ రామారావు



**గుత్తి, సెప్టెంబరు 7 (రిపబ్లిక్ న్యూస్):**

వినాయక చవితి పండుగ సందర్భంగా గుత్తి పట్టణం, మండల పరిధిలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించిన మండపాల నిర్వాహకులకు గుత్తి పోలీసులు కీలక సూచనలు చేశారు. ఈ మేరకు గుత్తి సీఐ రామారావు ఎస్సై అమీర్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.వినాయక విగ్రహాలను మండపాల్లో ప్రతిష్ఠించిన నిర్వాహకులతో మంగళవారం సాయంత్రం 4 గంటలకు గుత్తి పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలని సూచించారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు, శాంతిభద్రతల పరిరక్షణ, ఇతర అంశాలపై పోలీసు అధికారులు నిర్వాహకులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.అలాగే గుత్తి పట్టణం, మండల పరిధిలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలనుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సీఐ రామారావు స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా విగ్రహాలను ప్రతిష్ఠించవద్దని సూచించారు

## తిరుపతిలో బీజేపీ విస్తృత స్థాయి సమావేశం




**రేణిగుంట సెప్టెంబర్ :7(రిపబ్లిక్ న్యూస్ )**తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షులు సామశీచి శ్రీనివాస్ అధ్యక్షతన ఈరోజు జిల్లా అధికారుల, విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం మరియు 'సేవా సంకల్ప అభియాన్' కార్యశాల ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతిలో బీజేపీకి భారీ బలం చేకూరింది. భీమవరం చంద్రశేఖర్ బీజేపీ తీర్థం పుచ్చుకుని, తనతో పాటు 70 మందికి పైగా ప్రముఖులను, కార్యకర్తలను పార్టీ పెద్దల సమక్షంలో బీజేపీలోకి తీసుకువచ్చారు. రాష్ట్ర నాయకులు మధుకర్ జీ, నాగోతు రమేష్ నాయుడు, కోలా ఆనంద్, జల్లి మధుసూధన్, మునిసుబ్రమణ్యం, జిల్లా ఇంచార్జ్ కృష్ణారెడ్డి, వరప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బీడీ బాలాజీ, డాక్టర్ నరేష్ ల సమక్షంలో పార్టీలోకి చేరిన వారిలో బద్రి దుర్గాప్రసాద్, చంటి, విశ్వ, సూర్య, శివ, భైరవ, రాజా తదితర ముఖ్యులు ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఈ భారీ చేరికలు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపాయి.

గత పదేళ్లలో రైల్వేలు, జాతీయ రహదారులు, విమానాశ్రయం, గరుడ టెర్మినల్, ఐఐఐటీ, ఈసర్ వంటి ప్రాజెక్టులకు ₹,800 కోట్ల ప్రత్యక్ష నిధులు కేటాయించినందుకు గాను ప్రధాని నరేంద్ర మోదీకి ఈ సమావేశం ఏకగ్రీవంగా ధన్యవాదాలు తెలిపింది. అలాగే ఎస్.ఎస్. కెనాల్ పనులను తక్షణమే పూర్తి చేయడం, 'కపిలతీర్థం – వినాయక సాగర్' అనుసంధానం, మినీ ఫుడ్ టెస్టింగ్ లాబ్ ఏర్పాటు, లవ్ జిహాద్‌పై కఠిన చర్యలు మరియు రాయలసీమలో 'కల్చరల్ టూరిజం సర్క్యూట్' ఏర్పాటు చేయాలని పలు కీలక రాజకీయ తీర్మానాలు ఆమోదించారు. దీనితో పాటు ప్రధాని జన్మదినం పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు, వృక్షారోపణ, స్వచ్ఛ భారత్, 'సేవా జ్యోతి యాత్ర' వంటి సామాజిక కార్యక్రమాలను 'సేవా సంకల్ప అభియాన్' ద్వారా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

# మేరీమాత జన్మదినం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ

### గుత్తి ఆర్ఎస్‌లో ఘనంగా నిర్వహణ



**గుత్తి, సెప్టెంబరు 7:( రిపబ్లిక్ న్యూస్)**

మేరీమాత జన్మదినాన్ని పురస్కరించుకొని గుత్తి పట్టణంలోని గుత్తి ఆర్ఎస్‌లో సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీని ఘనంగా నిర్వహించారు. గుత్తి ఆర్ఎస్‌లోని సన్ జోసెఫ్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో క్రైస్తవ మత విశ్వాసులు, చర్చి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మేరీమాత జన్మదినం సెప్టెంబరు 8న జరుపుకోనున్న నేపథ్యంలో ఒకరోజు ముందుగా ఈ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించినట్లు చర్చి ప్రతినిధులు తెలిపారు. సన్ జోసెఫ్ చర్చి నుంచి ప్రారంభమైన ర్యాలీ పత్తికొండ రోడ్డు వరకు కొనసాగింది. భక్తులు చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకొని భక్తిశ్రద్ధలతో ర్యాలీలో పాల్గొన్నారు. మేరీమాతను స్మరిస్తూ ప్రార్థనలు చేస్తూ, శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా చర్చి ప్రతినిధులు మాట్లాడుతూ.. మేరీమాత జన్మదినాన్ని ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబరు 8న మేరీమాత జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ముందస్తుగా సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రతి ఏటా మేరీమాత జన్మదినం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న భక్తులు ప్రశాంత వాతావరణంలో కొవ్వొత్తులు చేతబూని ముందుకు సాగారు. ఈ సందర్భంగా మేరీమాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు చర్చి ప్రతినిధులు తెలిపారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/67888



# బైండ్ ఓవర్ ఉల్లంఘింస్తే చర్యలు తప్పవు

**- డి ఎస్ పి శ్రీనివాస్ రావు**



**రేణిగుంట సెప్టెంబర్ :7 ( రిపబ్లిక్ న్యూస్ )**

ప్రజల భద్రత, ప్రశాంత జీవనం మరియు శాంతిభద్రతల పరిరక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు రౌడీషీటర్లు, పునరావృత నేరస్థులు మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాలను అరికట్టేందుకు కఠినమైన నిరోధక చర్యలు చేపడుతున్నారు.ఈ క్రమంలో బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించిన రౌడీషీటర్ బండి జయచంద్రకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు.బండి జయచంద్ర, 26 సంవత్సరాలు, తండ్రి బి. చెంగలరాయుడు, ్రాచీ= కాలనీ, చెంగారెడ్డిపల్లి గ్రామం, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా, స్వస్థలం సెట్టిగుంట గ్రామం, కడప జిల్లా. ఇతను ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.ఇతనిపై గతంలో రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో 3 కేసులు, రైల్వే కోడూరు, గాజులమాండ్యం మరియు ూఎ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్క కేసు చొప్పున మొత్తం 6 కేసులు నమోదైన నేపథ్యంలో రౌడీషీట్ తెరవబడింది.నేరప్రవృత్తిని విడిచిపెట్టి సత్ప్రవర్తనతో జీవించే అవకాశం కల్పించడంతో పాటు, ప్రజా శాంతిభద్రతలను పరిరక్షించే ఉద్దేశంతో రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు సూచనల మేరకు, రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. జయచంద్ర 02-05-2026న రేణిగుంట మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట జయచంద్రను బైండ్ ఓవర్ చేయించారు.అయితే, బైండ్ ఓవర్‌లో ఉన్నప్పటికీ 17-08-2026 రాత్రి చెంగారెడ్డిపల్లి గ్రామంలో మద్యం సేవించి గొడవకు పాల్పడి, వ్యక్తులపై దాడి చేసినట్లు విచారణలో నిర్ధారణ కావడంతో అతనిపై కేసు నమోదు చేయబడింది.బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు 07-09-2026న రేణిగుంట మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ శ్రావణ్ కుమార్ ఎదుట హాజరుపరచగా, విచారణ అనంతరం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ సందర్భంగా డి ఎస్ పి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. రౌడీషీట్ అనేది కేవలం పోలీసుల పర్యవేక్షణ చర్య మాత్రమే కాకుండా, నేరప్రవృత్తిని విడిచిపెట్టి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించేందుకు ఒక అవకాశం కూడా అని డి.ఎస్.పి తెలిపారు.

అయితే, బైండ్ ఓవర్ వంటి చట్టపరమైన నిరోధక చర్యలను ఉల్లంఘిస్తూ తిరిగి నేరాలకు పాల్పడే వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రౌడీషీటర్లు, పునరావృత నేరస్థులు తమ ప్రవర్తనను మార్చుకుని, మద్యం మరియు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి, కుటుంబం మరియు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సీఐ జయచంద్ర సూచించారు.చట్టాన్ని గౌరవించే ప్రతి పౌరుడికి తిరుపతి జిల్లా పోలీసులు అండగా ఉంటారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే వ్యక్తులు ఎవరైనా సరే, చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని సీఐ జయ చంద్ర హెచ్చరించారు.ప్రజల సహకారంతో భయరహిత, ప్రశాంత, నేరరహిత సమాజ నిర్మాణమే తిరుపతి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అని ఎస్ ఐ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

# రేణిగుంట పట్టణం లో తాగు నీటి సమస్య ను తీర్చిన టీడీపీ పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా...



**రేణిగుంట సెప్టెంబర్ :7(రిపబ్లిక్ న్యూస్ )**

రేణిగుంట పట్టణం లో వినాయక నగర్ నందు ఎన్నో రోజుల నుండి ప్రజలు తాగు నీటి సమస్య తో ఇబ్బంది పడుతున్నారు. ఇందులో భాగంగా ప్రజల సమస్య ను గుర్తించి వినాయక నగర్ టీడీపీ ఇంచార్జి చిన్న బాబు,పట్టణ అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే ఆయన స్పందించి పంచాయతీ అధికారులతో మాట్లాడి, వినాయక నగర్ నందు 24 గం"ల వాటర్ లైన్ (కులాయి) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, లో ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు వడ్డీమిట్ట కిరణ్,వెంకటేశ్వర్లు,జగదీష్,హేమంత్, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# దమ్ముంటే వైఎస్ఆర్సిపి కార్యకర్తలను తాకండి చూద్దాం.

**మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు.**







**రైల్వే కోడూరు సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ ఫంక్షన్ హాల్ నందు సోమవారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంజరిగినది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు పలువురు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను నామినేషన్ కూడా వెయ్యనీయమని చొకబారు మాటలు మాట్లాడుతూ భయపెట్టాలని చూస్తున్నారాని వాళ్ళకి సవాల్ విసురుతూ తెలియచేస్తున్నాను అంటూ ప్రతి ఒక్క పంచాయతీలో అభ్యర్థులు నిలబెడతామని, మేజర్ పంచాయతీలలో గెలుచుకొని, ఎంపీటీసీలు వార్డు మెంబర్లు, జడ్పిటిసిలు, ప్రతి ఒక్కరిని గెలిపించుకునే దిశగా ముందుకు వెళతామని ప్రతి ఒక్క అభ్యర్థికి కార్యకర్తకి తాను అండగా ఉంటానని దమ్ముంటే ఎవరైనా వచ్చి వైఎస్ఆర్సిపి కార్యకర్తలను తగలండి చూద్దాం అంటూ రైల్వేకోడూరు కూటమి నాయకులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు,

కడప పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి మాట్లాడుతూ : ప్రతి గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఇప్పటినుండే ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలని ఆయా గ్రామాల్లో మన కార్యకర్తలు కూర్చొని మాట్లాడుకొని సరైన అభ్యర్థిని ఎంచుకొని ఒక దిశ నిర్దేశానికి రావాలని, ఇప్పటికే గ్రామ కమిటీల్లో నమోదు చేసుకున్న సభ్యులందరికీ ఐడి కార్డులు వచ్చాయని ఇంకా కొన్ని రావాల్సి ఉన్నాయని అవి కూడా వీలైనంత త్వరగా ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎక్కడ ఏ కార్యకర్త కూడా అధైర్యపడకుండా ఉండాలని వాళ్లకి మేము ఎప్పుడూ అండగా ఉంటామని తెలియచేసారు,

అనంతరం రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి కమిటీలలో ఉన్న పలువురు సభ్యులకు వచ్చిన ఐడి కార్డులను వారికి అందజేశారు

ఈ కార్యక్రమంలో చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుల అన్వర్ భాష, జెడ్పిటిసి రత్నమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, యువ నాయకులు పంజం శ్రీ వర్ధన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, మాజీ సర్పంచి రామకృష్ణ, ఎంపీటీసీలు జనార్దన్ రాజు, మహేష్ రెడ్డి, బండారు మల్లికార్జున, జిల్లా యూత్ సెక్రటరీ డమ్ము రఘు,జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ, రాజా (గని ) ఎక్స్ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ, ముస్లిం మైనార్టీ స్టేట్ సెక్రటరీ ముజీబ్,సుంకేసుల రఫీ, సీనియర్ నాయకులు పర్వతం విజయ్ కుమార్ రెడ్డి,నరేంద్ర వర్మ, కరిముల్లా, మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు, కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు భారీగా పాల్గొన్నారు

# స్కూటరు కారు డి- ఇద్దరికి తీవ్ర గాయాలు.

**రైల్వే కోడూరు సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**



ఓబులవారిపల్లి మండలం మంగంపేట జాతీయ రహదారి లో స్కూటర్ కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది సోమవారం సాయంత్రం 3.30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిసారు, మంగంపేటలో డ్యూటీ ముగించుకుని స్కూటర్ పై కోడూరు మండలంలోని బుడుగుంట పల్లె గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వెళుతుండగా కోడూరు వైపు నుండి రాజంపేట వైపు వెళుతున్న వాహనం డి కొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలపాయాలైనట్లు తెలిసింది ఒకరు వడ్డే మల్లికార్జున వయసు సుమారు 38 సంవత్సరాలు ఉంటుందని,ఇంకొకరు చౌడవరం రవివయసు 42 సంవత్సరాల పైబడి ఉంటుందని, , గాయపడిన ఇద్దరిని తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# తిరుపతికి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్..!

**అమరావతి సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులకు, కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే వారికి భారతీయ రైల్వే శాఖ తీపి కబురు అందించింది. కర్ణాటకలోని శివమొగ్గ టౌన్ నుండి బెంగళూరు మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతికి నూతన 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' రైలును ప్రారంభించాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. ఓ ఎంపీ అభ్యర్థన మేరకు రైల్వే బోర్డు సానుకూలంగా స్పందించింది. ఈ ప్రతిపాదనతో ఏపీలో మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. శివమొగ్గ పట్టణం, తిరుపతి మధ్య బెంగళూరు మీదుగా కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అభ్యర్థనకు రైల్వే బోర్డు సానుకూలంగా స్పందించింది. ఈ సర్వీసు కోసం అధికారిక ప్రతిపాదనను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం.తిరుపతి నుంచి రైలు అనుసంధానాన్ని విస్తరించి, మెరుగుపరచాలన్న ఎంపీ అభ్యర్థన మేరకు నైరుతి రైల్వే రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో ఈ ప్రతిపాదనను చేర్చారు. ఈ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకున్నందుకు రైల్వే బోర్డు ఛైర్మన్, సీఈఓకు గురుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. అలాగే, మిగిలిన లాంఛనాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి, త్వరలోనే ఈ సేవను ప్రారంభించాలని అధికారులను కోరారు.ప్రతిపాదిత రైలు తిరుపతి, శివమొగ్గ, బెంగళూరు మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని, తద్వారా యాత్రికులకు, అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి, ఇతర ప్రయోజనాల కోసం ప్రయాణించే ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ, బెంగళూరు పరిసర ప్రాంతాల నుండి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులకు ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది. అలాగే ఉన్నత విద్య, వైద్య సేవలు, ఉద్యోగాలు, వ్యాపార నిమిత్తం బెంగళూరు, తిరుపతి మధ్య ప్రయాణించే వారికి అత్యంత వేగవంతమైన, సుఖవంతమైన రవాణా సౌకర్యం లభిస్తుంది.

# వృద్ధ మహిళపై సీఐ దురుసు ప్రవర్తన

**మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు**




**అమరావతి సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**

బాపట్ల జిల్లా చీరాల టూటౌన్ సీఐ శశికుమార్ కార్డన్ సెర్చ్ నిర్వహిస్తూ ఓ ఇంటి బయట వృద్ధురాలితో అసభ్యంగా ప్రవర్తించడం, దూషించడంపై సర్వత్రా విమర్శలు చెలరేగుతున్నాయి. సీసీ కెమెరాలో నమోదైన ఈ దశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ హల్‌చల్ చేస్తున్నాయి. చట్టప్రకారం, నైతికంగా ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదంటూ ప్రజా సంఘాల నేతలు మండిపడుతున్నారు.బాపట్ల జిల్లా చీరాల రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్‌లో తాజాగా చోటుచేసుకున్న ఘటన పోలీసు శాఖ ప్రతిష్టపై మరోసారి చర్చకు దారితీసింది. ఎస్టీ ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ఓ వృద్ధ మహిళతో రెండో పట్టణ సీఐ శశికుమార్ వ్యవహరించిన తీరుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సెప్టెంబర్ 6వ తేదిన ఆదివారం కార్డన్ సెర్చ్ సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. వైరల్‌గా మారిన వీడియోలో సీఐ శశికుమార్ వృద్ధ మహిళతో దురుసుగా మాట్లాడుతున్న దృశ్యాలు, అభ్యంతరకరమైన పదజాలంతో సంభాషిస్తున్నట్లు కనిపించే, వినిపించే దృశ్యాలు పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజలలో మరింత అపనమ్మకాన్ని కలిగించేలా ఉన్నాయి. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం పేరుతో కొంతమంది పోలీసులు వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయంగా ఉంటోంది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారి ఒక వృద్ధ మహిళతో దురుసుగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడం తీవ్ర విమర్శలకు కారణమవుతోంది. పోలీస్‌శాఖ శాంతిభద్రతల పరిరక్షణ కోసం కార్డన్ సెర్చ్ లు నిర్వహించే హక్కు ఉన్నప్పటికీ, ఆ సమయంలో పౌరుల, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించే అధికారం ఏ చట్టం ఇవ్వలేదు. పోలీసు నియమావళి ప్రకారం ప్రజలతో, ముఖ్యంగా బలహీన వర్గాలు, వృద్ధులతో సంయమనంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలి. డ్యూటీలో ఉండి కూడా దురుసుగా, అసభ్యంగా ప్రవర్తించిన అధికారులపై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇలాంటి ఘటనలపై బాపట్ల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ లేదా ఇతర ఉన్నతాధికారులకు సాక్ష్యాలతో కూడిన వీడియో, లేదా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసి న్యాయం కోరవచ్చు. పోలీసులు బూతులు తిట్టడం లేదా అసభ్య పదజాలం ఉపయోగించడం చట్టప్రకారం, నైతికంగా ఏమాత్రం సరైనది కాదు. భారత రాజ్యాంగం, చట్టాలు పౌరుల ఆత్మగౌరవానికి రక్షణ కల్పిస్తాయి. నిందితులతో లేదా సామాన్య ప్రజలతో మాట్లాడేటప్పుడు పోలీసులు గౌరవప్రదంగా ప్రవర్తించాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. పోలీస్ మాన్యువల్, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, డ్యూటీలో ఉన్న ఏ పోలీస్ అధికారి కూడా పౌరులను దూషించడం, అవమానించడం చేయకూడదు. ఎవరైనా వ్యక్తిని పబ్లిక్‌గా బూతులు తిడితే లేదా అవమానిస్తే భారతీయ న్యాయ సంహిత, ఇతర నిబంధనల ప్రకారం అది నేరంగా పరిగణించబడుతుంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారిని లేదా రోడ్డుపై వెళ్లే వాహనదారులను బూతులు తిట్టడం మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది. ఒకవేళ పోలీసులు అలా ప్రవర్తిస్తే సదరు పోలీస్ అధికారిపై ఉన్నత అధికారులు డిఎస్పి, ఎస్పికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చు.

# నిరుద్యోగులపై బురదజల్లుతారా?

**కష్టపడి మెగా డీఎస్సీ సాధించారు -ఏపీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఫైర్**




**అమరావతి, సెప్టెంబర్ 7 రిపబ్లిక్ న్యూస్.**

మెగా డీఎస్సీలో ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను, వారి విజయాన్ని అవమానించేలా వైసీపీ నేతలు చౌకబారు ఆరోపణలు చేయడం అత్యంత బాధాకరమని ఏపీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మెగా డీఎస్సీ సాధించిన అభ్యర్థులను వేధించడం, వారిపై బురదజల్లడాన్ని వైసీపీ నేతలు వెంటనే మానుకోవాలని హితవు పలికారు. 2018 డీఎస్సీలో తృటిలో ఉద్యోగం కోల్పోయినప్పటికీ నిరాశ చెందకుండా.. ఏడేళ్ల పాటు పట్టుదలతో, రాత్రింబవళ్లు తేడా లేకుండా చదివి ఎన్నో త్యాగాలు చేసి 2025 మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించారని మంత్రి కొనియాడారు. వారి విజయాన్ని స్వార్థ రాజకీయాల కోసం అవమానించడం తగదని మండిపడ్డారు. అప్లికేషన్ల స్వీకరణ నుంచి మెరిట్ జాబితా విడుదల వరకు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేసిందని స్పష్టం చేశారు. మెరిట్, అర్హత ప్రాతిపదికన ఉద్యోగాలు సాధించిన వారి కష్టాన్ని ప్రశ్నించడం ఆయా అభ్యర్థుల కుటుంబాల త్యాగాలను అవమానించడమేనని ధ్వజమెత్తారు. యువత భవిష్యత్తుతో రాజకీయ క్రీడలొద్దని, అభ్యర్థుల ఆవేదనను గ్రహించి జగన్ తక్షణమే తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు.

# అల్లిపూర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ సభ్యులను సాల్వతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సంజయ్ కుమార్

**రాయికల్ మండలం సెప్టెంబర్,07( రిపబ్లిక్ న్యూస్)**

అభివృద్ధి ప్రదాత జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని వారి క్యాంపు కార్యాలయంలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల అల్లీపూర్ గ్రామ (ఎంబారి) మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ఈ సందర్భంగా సంఘ సభ్యులు గ్రామ కాంగ్రెస్ కుటుంభ సభ్యుల సమక్షంలో ఎగ్గల్ చెరువు క్రింది బ్రిడ్జ్ డామేజ్ అయ్యినందున దాని మరమ్మత్తుకు నిధులు మంజూరు కోరగా సానుకూలంగా స్పందించిన గౌరవ మ్మెల్యే సంబంధిత అధికారులను బ్రిడ్జ్ రిపేర్ ఎస్టిమేషన్ వేయించి త్వరలో మంజూరు చేయిస్తానని తెలుపడం జరిగింది,కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎంబారి







రాజేందర్, ఉపాధ్యక్షులు ఎంబారి శ్రీకాంత్, కోశాధికారి ఎంబారి రాజన్న, కార్యదర్శి ఎంబారి గంగన్న,& సంఘ సభ్యులు జక్కుల గంగారెడ్డి, ఎంబారి రాజన్న,మరియు గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమీ వెంకటేష్,నాయకులు కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి యం.ఏ. మోఖీద్, మాజీ ఉపసర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, వేముల సతీష్, దొబ్బల వేణు, శ్రీరాముల గణపతి, మహమ్మద్ ఎజాస్ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది డ్రైవర్ అజారుద్దీన్ గుండెపోటుతో మృతి -జగిత్యాల జిల్లా ఐహెచ్ఆర్ సి సంతాపం

**రాయికల్ మండలం సెప్టెంబర్,07( రిపబ్లిక్ న్యూస్)**




జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ మున్సిపల్ లో పరిశుద్ధ ఆటో డ్రైవర్ గా ఎండి అజారుద్దీన్ (అజ్జు) గత ఏడు సంవత్సరాల నుండి పనిచేస్తు గుండెపోటుతో మరణించడం బాధాకరణమని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఒక ప్రకటనలో విచారశీ వ్యక్తపరిచారు, రాయికల్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మున్సిపల్ అధికార సిబ్బంది పారిశుద్ధ్య సిబ్బంది ప్రగాఢ సానుభూతి తెలిపారు నిత్యము వేకువ జామున లేచి క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననాలు పొందడని అజ్జు అంటే అందరి వాడుగా అందుబాటులో ఉండి నవ్వుతూ నవ్విస్తూ విధులు నిర్వర్తించి విలువగా ఉంటూ అందరి మదిలో ఉన్నాడని ఇంత మంచి మనిషి మనరాయికల్ మున్సిపల్ లో పరిశుద్ధ కార్మికుడిగా ఆటో డ్రైవర్ గా దొరకడం మన అదృష్టంగా భావించిన ప్రజలకు ఇక లేడు అనే బాధ జీర్ణించలేకపోతున్నారనీ రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గన్నవరం ప్రభాకర్, రాయికల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, యన్, ఎల్, జి, మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషీర్,మున్నుబాయ్, ఆడెపు రాజమౌళి అలాగే సురేష, ప్రసాదు, శ్యాంసుందర్, జగదీశ్వర్ లు విచారం వ్యక్తపరిచారు

# జగన్నాథ్ పూర్ బోర్నపెల్లి మధ్యన వాగుపై బ్రిడ్జి ఎప్పుడు నిర్మిస్తారు

## ప్రజావాణిలో అధికారులకు విన్నవించిన జగన్నాథ్ పూర్ ప్రజలు

**రాయికల్ మండలం సెప్టెంబర్,07( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాపూర్, బోర్నాపల్లి మధ్యలో పెద్దవాగు పైన వంతన నిర్మాణము పనులు చేప్పట్టుటా మరియు మూడు సంవత్సరాల అయినప్పటికీ చర్యలు చేపట్టలేదు 17.50 లక్షల నిధులు ప్రస్తుతం ప్రభుత్వం కేటాయించు జరిగినా ఎటువంటి "పనులు ఇప్పటి వరకు చేపట్టలేదు. ఇ విషయము ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలి అని కోరుతున్నారు ఆదివాసి గ్రామము జగన్నాథపూర్, బోర్నపల్లి, వంతెన లేక చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నాము జగన్నాథపూర్ నాయకపు గూడెం ప్రజలేనమేము అందరంకూడా నిత్యఅవసర ముడి సరకులు ఇతర సేవలు పనులు కూగా పూర్తిగా బోర్నాపల్లి పైన ఆదారపడి ఉంటున్నాము.జగన్నాథ్ పూర్ , బోర్నపల్లి, మధ్యల పెద్దవాగు ఉండటం వలన చాలా సమస్యగ మరింది వర్షంకాలు వస్తే రానుపోను రవాణ సమస్యలు ఎదురుకుంటున్నాము. గతంలో కూడా చాలా మంది వాగు లో గల్లంతు అయిన విషయం తెలించింది. ప్రజాప్రభుత్వ వచ్చిన తరువాత మాజీ మంత్రి జీవన్ రెడ్డి మా అదివాసుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తెసుకొని వెళ్ళిగ ప్రస్తుత "స్సీ , ఎస్టి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ మంత్రి పదవి బాధ్యతలు చేప్పటిన తరువాత మొదటి సంతకం చేసి మంజూరు చెసినాది జగన్నాథపూర్ – బోర్నాపల్లి మధ్యలో పెద్ద వారు పైన 17.50 లక్షలు అయిన ప్రభుత్వంము అధికారులు వస్తున్నారు పోతున్నారు అయిన అప్పటికి ఇప్పటి వరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్ట లేదు. జగన్నాథ్ పూర్ –బోర్నాపల్లి గల వంతెన సమస్యను ప్రభుత్వం దుష్టకి తెసుకోన్ని వెళ్ళి జగన్నాథ్ పూర్ ప్రజలకు తగిన న్యాయం చేయలని అధికారులనునవ శక్తి యన్ అనిసియేషన్ఆత్రం సచిన్ రాజ్ జగన్నాథ్ పూర్ కోరుతున్నారు

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను తెలంగాణ అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు నిరసనగా..

# రాయికల్ మండల కేంద్రంలో నిరసన, ధర్నా నిర్వహించిన బి.ఆర్.యస్ శ్రేణులు



**రాయికల్ మండలం సెప్టెంబర్,07( రిపబ్లిక్ న్యూస్)**

అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్నా బి.ఆర్.యస్ పార్టీ ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ లను అక్రమంగా అరేస్టు నిరసిస్తూ జగిత్యాల జిల్లా రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో రాయికల్ మండల కేంద్రంలో బి.ఆర్.యస్ శ్రేణులు రోడ్డుపై బైటయించి ధర్నా చేపట్టడం జరిగింది. దాంతో పోలీసులు అక్కడకు చేరుకోని బి. ఆర్. యస్ నాయకులను ఆరెస్టు చేసారు.

ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, మండల & పట్టణ కో–ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డ,నాయకులు మహేశ్వర్ రావు, చింతలపెల్లి గంగారెడ్డి, జకిలేటి హరిష్ రావు, కన్నక మహేందర్,రాజేందర్ గౌడ్, రమాపతిరావు,మండ రమేష్, ఎనుగంటి రవి, రాజేశ్వర్ రావు, కోలరాజు,కునుమల్ల రాజం, తిరుపతి రావు,ముంజాజ్, రాంప్రసాద్,తలారి రమేష్,సుతారి తిరుపతి, సాగర్,గంగారెడ్డి,గంగమల్లయ్య, సత్యనారాయణ, భుక్యలక్ష్మి, బుజ్జక్క, సోహైల్, రాజేందర్ రెడ్డి, నవీన్, జగతిరెడ్డి, లక్ష్మణ్, చిన్నా,రవి గౌడ్,నారాయణ, రాజేందర్ రెడ్డి,శ్రీను నాయక్, వినోద్, మహేష్, అస్లాం, బట్టు రంజిత్,కంది రంజిత్, రాజు, మంగిలాల్, రంజిత్, ముజాహిత్, గంగాధర్ మరియు బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.









# మైతాపూ-ర్ రామాజీపేట్- రాయికల్ మధ్యలో గల బ్రిడ్జిలను తొందరగా పూర్తి చేయాలని కోరిన ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్

**రాయికల్ మండలం సెప్టెంబర్,07( రిపబ్లిక్ న్యూస్)**




ఆగస్టు 17 తారీఖున ప్రజావాణిలో భాగంగా రహదారులు బ్రిడ్జిలు అద్వాన్నంగా తయారైనవని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి ఆరోపించడు

ఇందుకు మన రహదారులు మరియు భవనాల శాఖ విడుదల చేసిన లేక సంఖ్య 2026 /27/64 ప్రకారము లేక లో సారాంశం పై విషయం పురస్కరించుకొని నిర్దేశంలో పేర్కొన్న విట న్నిటిని దృష్టిలో పెట్టుకొని తమరికి తెలియజేయునది ఏమనగా రాయికల్ మండల పరిధిలో మైతాపూర్ బ్రిడ్జి మరియు బతుకమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని ప్రస్తుతము రెండు బ్రిడ్జిలకు సంబంధించిన అప్రోచ్ పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని ఆడేపు రాజమౌళికి తెలిపారు ప్రస్తుతము సాధారణ వాహన రాకపోక లకు ఎటువంటి అంతరాయము కలగకుండా తాత్కాలికంగా మట్టి మరియు కంకరలో ఎంబామ్ కెంట్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సౌకర్యం కల్పించబడినదని ఇచ్చిన లేఖలో పొందుపరిచారు మైదాపూర్ బ్రిడ్జి విషయానికి వస్తే కాంట్రాక్టర్ బ్రిడ్జి పనులు పూర్తిచేసి ముగించుకున్నారని మిగిలిన అప్రోచ్ రోడ్డు పనులు కోరుట్ల రైకల్ రోడ్డు కు సంబంధించిన హైబ్రిడ్ యానిటీమోడల్ రహదారుల పునరుద్ధరణ హం స్కీం పీరియడికల్ రెన్యువల్ పనుల్లో భాగంగా చేపట్టబడనుంది సంబంధించిన కాంట్రాక్టర్ ప్రారంభమైన వెంటనే అప్రోచ్ పనులు కూడా ప్రారంభించబడును అలాగే రామాజీపేట బతుకమ్మ వాగు బ్రిడ్జి విషయంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తయినదని అయితే కాంట్రాక్టర్కు బిల్లు చెల్లింపులు ఆలస్యమైతుందని అప్రోచ్ రోడ్డు పనులు నిలిచిపోయినవని సంబంధిత బిల్లులు చెల్లింపు జరిగిన వెంటనే మీలో పనులు కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయబడును అని లేఖలో పేర్కొన్నారు దయచేసి ప్రభుత్వము కల్పించుకొని కాంట్రాక్టర్కు బిల్లు చెల్లించి బ్రిడ్జి నిర్మాణం యుద్ధ ప్రాతికపై. బ్రిడ్జి పనులు చేపట్టి ప్రజల రాకపోకలకు వాహనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి డిమాండ్ చేశారు

## రాయికల్ పట్టణ ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్యూరిఫైడ్ అందించిన స్నేహం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విక్రమ్

**రాయికల్ మండలం సెప్టెంబర్,07( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో స్నేహం చారిటబుల్ ట్రస్ట్ రాయికల్ వారి ఆధ్వర్యంలో రాయికల్ లొ గల ఇంద్రనగర్ కాలనీకీ చెందిన 43 మంది విద్యార్థులు వున్నా ప్రైమర్ స్కూల్ లొ స్కూల్ మొదలుకొని కొన్ని సంవత్సరలుగా బోర్ వాటర్ తగుతున్నారు అని తెలిసి స్నేహం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, అధ్యక్షులు సందెల విక్రమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకూ మంచి నీరు సదుపాయం కోసం వాటర్ ప్యూరి ఫై ని డొనేషన్ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమశీలో స్కూల్ స్టాఫ్, మరియు ట్రస్ట్ సభ్యులు, అన్వేష్, విజయ్, సునీల్, కార్తీక్, నవీన్, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలలో ఏకరూప దుస్తులు, షూలు పంపిణీ చేసిన సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్



**మల్లాపూర్ సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**

మల్లాపూర్ మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏకరూప దుస్తులు మరియు షూలు మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ విద్య పట్ల అశ్రద్ధగా ఉండకుండా చిన్నారులు ప్రతిరోజు క్రమం తప్పకుండా బడికి రావాలని, శ్రద్ధగా పాఠాలు విని చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, పాఠశాల చైర్మన్ ఆకుతోట లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు పి. రాజేందర్, ఉపాధ్యాయులు గోవర్ధన్, నిరంజన్, బి.ప్రవంతి, ప్రవళిక, సామాజిక కార్యకర్త వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మల్లాపూర్ సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**



మల్లాపూర్ మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన టీచర్లకు సోమవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసారు. వేముల శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం (మొగిలిపేట), తోట లింగన్న, స్కూల్ అసిస్టెంట్ (మొగిలిపేట), గురుగుపల్లి నర్సింగరావు, ప్రాథమిక పాఠశాల (రేగుంట), జెట్టి శ్రీలత ఎస్.ఓ. (కేజీబీవీ)లను మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ బీ.సీ సంఘం మండల అధ్యక్షులు ఇల్లేందుల రమేష్, మండలపాత్రికేయులు ఈనాడు కృష్ణమాచారి, నమస్తే తెలంగాణ సంజీవ్, జరుపుల రమేష్, వంగ శేఖర్, ఉడుగుల గంగాధర్, శేఖర్, పెంబి మహేష్, రిపబ్లిక్ న్యూస్ బండారి వెంకటేష్, మూడంపల్లి మహేష్ భా.జ.పా నాయకులు ముద్దం సత్య నారాయణ, ఎర్ర రాజు, సామాజిక కార్యకర్త వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి




**మల్లాపూర్ సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో విద్యుత్ కొరతతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంటలకు సరైన సమయంలో నీరందక ఎరువుల కొరతతో పంట వేసి నెలలు గడిచిన ఎరువులు అందక దిగుబడి తగ్గిపోయే ఆస్కారం ఉందనిసోమవారం రోజున ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. కాబట్టి విద్యుత్తు కొరతను తీర్చి సకాలంలో ఎరువులను అందించి, పంటల బీమా పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాల్సిందిగా ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు కాసార భూమరెడ్డి, మండల అధ్యక్షులు కళ్లెం మైపాల్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు పోచంపల్లి చిన్న రమేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మొరాపు గంగారాజం, డబ్బారమేష్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఏనుగు ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాడీ ఫ్రీజర్ అందజేసిన ప్రముఖ విలేఖరి నిమిష కవి రాజేష్



**మల్లాపూర్ సెప్టెంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**మల్లాపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం తన తండ్రి నిమిష కవి సారంగం స్మారకార్థం మల్లాపూర్ ప్రజలకు నిమిష కవి రాజేష్ బాడీ ఫ్రీజర్ ను అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ ను పలువురు గ్రామస్తులు అభినందించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ కూడా తన తల్లిదండ్రుల స్మారకార్థం త్వరలోనే వైకుంఠ రథం చేయిస్తానని మల్లాపూర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి&కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎం.పీ.పీ నల్ల రాజన్న, గుండంపల్లి సర్పంచ్ దప్పుల పద్మ –నర్సయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రుద్ర రామ్ ప్రసాద్, వార్డు సభ్యులు ముష్కరి రమేష్, కొంపెల్లి రాకేష్, ఎనుగంటి నరేష్, కాషవత్తుల లక్ష్మి–గంగా రెడ్డి, ఏనుగు లక్ష్మి–ఏ. వి. ఆర్, ప్రముఖ విలేఖరులు రంజిత్, సతీష్, బద్దం శ్రీను, రాంచంధర్ రెడ్డి, సామాజిక కార్యకర్త వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి

**ప్రజా రిపబ్లిక్ / అందోల్ /సెప్టెంబర్ 7**



జోగిపేట పట్టణానికి చెందిన దీ=నా పార్టీ నాయకుడు నాయికోటి అశోక్ కుమార్ మాజీ అగ్రికల్చర్ కమిటీ డైరెక్టర్ గారి గృహ ప్రవేశానికి హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ చేసిన మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి మరియు వారితో పాటు జోగిపేట దీ=నా పార్టీకి చెందిన మాజీ అగ్రికల్చర్ కమిటీ చైర్మన్ మల్లికార్జున్ గుప్త గారు,ఉదయ్ బాబు గారు, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ మహేష్ యాదవ్,ఉసనాగరాజు,ఫైజల్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత

**22ఏ నిషేధిత జాబితా, డాటెడ్ ల్యాండ్స్ సమస్యలకు వేగవంతమైన పరిష్కారం**

**ఆరు నెలల్లో 367 మంది రైతులకు 965 ఎకరాలకు పైగా భూ సమస్యలకు పరిష్కారం**

**రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పారదర్శకంగా సేవలు**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**





**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 07 (రిపబ్లిక్ న్యూస్)**
రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించి, వారికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించిన అనంతరం, మహానంది మండలానికి చెందిన 88 మంది రైతులకు సంబంధించిన 197 ఎకరాల భూ సమస్యలను పరిష్కరించి, ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 22ఏ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించడం, డాటెడ్ ల్యాండ్స్ సమస్యలను క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, అర్హులైన రైతులకు సకాలంలో న్యాయం చేయాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కార ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ఆరు నెలల్లో 965 ఎకరాలకు పైగా భూ సమస్యలకు పరిష్కారం జిల్లాలో గత ఆరు నెలల్లో 22ఏ నిషేధిత జాబితా నుంచి భూముల తొలగింపు, డాటెడ్ ల్యాండ్స్ క్రమబద్ధీకరణకు సంబంధించి 964 ఎకరాల 97 సెంట్ల భూమికి పరిష్కారం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. తద్వారా జిల్లా వ్యాప్తంగా 367 మంది రైతులకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కారమైనట్లు కలెక్టర్ వివరించారు. ఈ క్రమంలో ఆత్మకూరు డివిజన్లో 115 మంది రైతులకు సంబంధించిన 245 ఎకరాలు, బనగానపల్లె డివిజన్లో 33 మంది రైతులకు సంబంధించిన 135 ఎకరాలు, డోన్ డివిజన్లో 30 మంది రైతులకు సంబంధించిన 87 ఎకరాల 63 సెంట్ల భూమికి పరిష్కారం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా నంద్యాల డివిజన్లో అత్యధికంగా 189 మంది రైతులకు సంబంధించిన 499 ఎకరాల భూమికి పరిష్కారం చూపినట్లు కలెక్టర్ వివరించారు. మహానంది మండలానికి చెందిన 88 మంది రైతులు 197 ఎకరాల భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోగా, వాటన్నింటినీ పరిష్కరించి సంబంధిత రైతులకు ప్రొసీడింగ్స్ కాపీలను అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

### రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు

భూ సమస్యల పరిష్కారంలో సాంకేతికతను వినియోగిస్తూ ప్రక్రియను మరింత సరళతరం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వెబ్ల్యాండ్లో నమోదైన వివరాలకు సంబంధించిన కాపీలను ప్రొసీడింగ్స్తో పాటు నేరుగా అందజేస్తున్నామని పేర్కొన్నారు. భూమి తమ ఆధీనంలో ఉందని నిరూపించుకునేందుకు రైతులు అనవసరంగా పెద్ద సంఖ్యలో పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేకుండా, నిబంధనల ప్రకారం అవసరమైన ప్రామాణిక ఆధార పత్రాల ఆధారంగా దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కార ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అనవసర జాప్యానికి తావులేకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

### ఆర్ఎక్స్ కాపీల కోసం రైతులను ఇబ్బంది పెట్టవద్దు - జాయింట్ కలెక్టర్

జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ, గత ఆరు నెలల్లో 965 ఎకరాల భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లు తెలిపారు. 22ఏ భూముల తొలగింపు ప్రక్రియలో రైతులపై అనవసర పత్రాల భారం మోపకుండా, ఆర్ఎక్స్ కాపీలను అడిగి రైతులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. 12 ఏళ్ల పొసెషన్కు సంబంధించిన రికార్డులు లేదా ఆర్ఓఆర్/మ్యుటేషన్ వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే, వాటి ఆధారంగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించినట్లు తెలిపారు. జీఓ-44 ప్రకారం కొన్ని భూ సమస్యల పరిష్కార అధికారాలను ఆర్డీఓలకు వికేంద్రీకరించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. దీంతో ఆర్డీఓ స్థాయిలోనే కేసులను పరిశీలించి, నిబంధనల మేరకు అర్హత కలిగిన భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేలా చర్యలు చేపడుతున్నట్లు జెసి వివరించారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు కొత్త దరఖాస్తుల స్వీకరణ

**సెప్టెంబరు 7 నుంచి 16 వరకు దరఖాస్తుల నమోదు**

**అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 07 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద అర్హులైన కొత్త లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం నూతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంపై జిల్లా, మండల స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద సెప్టెంబరు 7 నుంచి 16వ తేదీ వరకు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో కొత్త పింఛన్ దరఖాస్తులను స్వీకరించి, ఆన్లైన్లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత కార్యాలయాల్లో సమర్పించాలని, డిజిటల్ అసిస్టెంట్/వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి ఈ కేవైసీ పూర్తి చేసిన అనంతరం దరఖాస్తుదారులకు రశీదు అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల ప్రాథమిక అర్హతలను సెప్టెంబరు 17 నుంచి 21 వరకు పరిశీలించనున్నారని, అర్హత పొందిన దరఖాస్తులకు సెప్టెంబరు 22 నుంచి 24 వరకు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం తుది పరిశీలన, బడ్జెట్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించే ప్రక్రియను సెప్టెంబరు 25, 26 తేదీల్లో చేపడతారని వివరించారు. కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రైస్ కార్డు/ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పాటు పింఛన్ కేటగిరీకి సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. వితంతువులు భర్త మరణ ధ్రువీకరణ పత్రం, వికలాంగులు 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నట్లు తెలిపే సదరమ్ సర్టిఫికెట్, ఇతర ప్రత్యేక కేటగిరీల వారు సంబంధిత అధికారుల ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి బడ్జెట్ విడుదలైన అనంతరం అర్హులైన వారికి పింఛన్ మంజూరు ఉత్తర్వులు ఆన్లైన్లో జారీ అవుతాయని, పింఛన్ మంజూరైన నెల నుంచే చెల్లింపులు వర్తిస్తాయని, గత నెలలకు సంబంధించి బకాయి చెల్లింపులు ఉండవని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు కాలపట్టికను కచ్చితంగా పాటిస్తూ దరఖాస్తుల పరిశీలనను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా దరఖాస్తులను బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా నాణ్యతతో పరిష్కరించాలి

**పిజిఆర్ఎస్కు 263 దరఖాస్తులు**

**రీఓపెన్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 07 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా మొత్తం 263 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

**రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి**
రీఓపెన్ అయిన దరఖాస్తుల్లో ఇంకా 66 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. వాటిని సంబంధిత అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి, పెండింగ్కు గల కారణాలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ప్రజలు అందజేసిన దరఖాస్తుల్లో పెండింగ్లో ఉన్న వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 131 దరఖాస్తుల స్వీకరణ**
భూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిశీలించి సత్వర పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్స్ ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 131 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 7, అడంగల్ సవరణలకు సంబంధించినవి 16, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఏ భూములకు సంబంధించినవి 10, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 20, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్కు సంబంధించినవి 36, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 33, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 9 ఉన్నట్లు కలెక్టర్ వివరించారు.

**పిజిఆర్ఎస్లో ప్రజలు సమర్పించిన కొన్ని దరఖాస్తులు**
1)రుద్రవరం మండలం బీరవోలు గ్రామానికి చెందిన ఎల్. బాలస్వామి తనకు సర్వే నెం.102/2లో 5 ఎకరాల 12 సెంట్ల భూమి ఉందని, గత 40 సంవత్సరాలుగా ఆ భూమిని సాగు చేసుకుంటున్నప్పటికీ చుక్కల భూమిగా నమోదైందని తెలిపారు. సదరు భూమిని చుక్కల భూముల జాబితా నుంచి తొలగించి న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్కు దరఖాస్తు సమర్పించారు.
2)నంద్యాల అర్బన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పి. వీరమ్మ తనకు సర్వే నెం.1459/11లో 0.53 సెంట్ల భూమి ఉందని, అది అసైన్మెంట్ ఫ్రీహోల్డ్గా నమోదైందని తెలిపారు. సదరు భూమిని అసైన్మెంట్ ఫ్రీహోల్డ్ నుంచి తొలగించి న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్కు దరఖాస్తు సమర్పించారు.
3)పాణ్యం మండలం తోగరచేడు గ్రామానికి చెందిన నరసింహులు తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు బాధ్యతగా తీసుకుని, సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# తాగునీటి అవసరాలకే ప్రస్తుత నీటి విడుదల.. అనధికార వినియోగాన్ని అడ్డుకోవాలి

**14 లక్షల పశుసంపద దాహార్తిని తీర్చడంతో పాటు భూగర్భ జలమట్టం పెంపునకు చర్యలు**

**ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి కుంటలు, చెరువులు, ఎస్.ఎస్. ట్యాంకులను నింపాలి**

**రైతులకు వాస్తవ పరిస్థితులను మర్యాదపూర్వకంగా వివరించి సహకారం పొందాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)**
సూపర్ ఎల్నినో ప్రభావం, అల్ప వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతల కారణంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని సాగునీటి అవసరాలకు కాకుండా ప్రజలు, పశుసంపద తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించిన అనంతరం, కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, సూపర్ ఎల్నినో ప్రభావం, అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం నేపథ్యంలో ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడం, బోర్ల రీఛార్జ్కు దోహదపడటం, జిల్లాలోని ఏ గ్రామంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడటమే ప్రస్తుత నీటి విడుదల ప్రధాన ఉద్దేశ్యమని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 14 లక్షల పశుసంపద ఉన్నందున ప్రజలతో పాటు పశువుల తాగునీటి అవసరాలను తీర్చడం ప్రభుత్వ బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. కేసీ కెనాల్, కొలిమిగుండ్ల బ్రాంచ్ కెనాల్, ఎస్ఆర్బిసి కాలువల ద్వారా విడుదలైన నీటిలో ఒక్క నీటి బొట్టు కూడా వృథా కాకుండా ప్రతి కుంట, చెరువు, 13 ఎస్.ఎస్. ట్యాంకులను నింపేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి ప్రవాహ మార్గాలు, స్లూయిస్ల నుంచి అనధికారికంగా నీటిని తోడడం, ట్యాప్ చేయడం లేదా గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించడం వంటి చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ నీటి వనరులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో సాగునీరు అందించడం సాధ్యం కాని పరిస్థితిని రైతులకు కఠినంగా కాకుండా మర్యాదపూర్వకంగా, వాస్తవ పరిస్థితులను వివరిస్తూ అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఆహార శుద్ధి రంగంలో సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు పీఎంఎఫ్ఎంఈ పథకం అండ

**రైతులకు అదనపు ఆదాయం..**

**స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం**

**35 శాతం సబ్సిడీతో పాటు బ్యాంకు రుణ సదుపాయం**

**గానుగ నూనె వినియోగంతో ఆరోగ్యకర సమాజానికి ప్రోత్సాహం**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**






**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 07 (రిపబ్లిక్ న్యూస్)**
ఆహార శుద్ధి రంగంలో సూక్ష్మ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా రైతులు, మహిళలు, ఔత్సాహికులకు అదనపు ఆదాయ మార్గాలు కల్పించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంపొందించడమే ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార సంస్కరణ పరిశ్రమల క్రమబద్ధీకరణ (పీఎం ఎఫ్ఎంఈ) పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్ట ప్రాంతంలో పి ఎం ఎఫ్ఎం ఈ పథకం ద్వారా ఏర్పాటు చేసిన "స్వేచ్ఛ బుల్ డ్రివెన్ ఆయిల్స్" గానుగ నూనె తయారీ యూనిట్ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ( ఎఫ్ పి ఓలు), వ్యక్తిగత ఔత్సాహికులు ఆహార శుద్ధి రంగంలో యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తోందన్నారు.

**35 శాతం సబ్సిడీతో యూనిట్ల ఏర్పాటు**
పి ఎమ్ ఎఫ్ ఎమ్ ఈ పథకం ద్వారా అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రాజెక్టు వ్యయంలో 35 శాతం వరకు సబ్సిడీ, గరిష్టంగా రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం క్రెడిట్ లింక్డ్ పథకంగా అమలవుతున్నందున, బ్యాంకుల సహకారంతో యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సబ్సిడీ, బ్యాంకు రుణాల అనుసంధానం, యూనిట్ల స్థాపనకు అవసరమైన మార్గదర్శక సహకారం అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

**నంద్యాల జిల్లాలో 56 యూనిట్ల లక్ష్యం.. 41 యూనిట్ల గ్రౌండింగ్**
నంద్యాల జిల్లాకు ప్రస్తుత సంవత్సరానికి 56 ప్రాసెసింగ్ యూనిట్ల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు 41 యూనిట్లను విజయవంతంగా గ్రౌండింగ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారుల సమిష్టి కృషితో జిల్లాలో ఆహార శుద్ధి రంగానికి సంబంధించిన అనేక సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని పేర్కొన్నారు. పిఎంఎఫ్ ఎం ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడంతో పాటు, భవిష్యత్తులో మరింత విస్తరించి ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రైతుల ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు ఇటువంటి యూనిట్లు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

**గానుగ నూనె వినియోగాన్ని ప్రోత్సహించాలి**
ప్రస్తుతం ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో సహజసిద్ధమైన, నాణ్యమైన, ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం వైపు ఆసక్తి పెరుగుతోందని కలెక్టర్ అన్నారు. ఈ నేపథ్యంలో సాంప్రదాయ పద్ధతిలో గానుగ ద్వారా తయారయ్యే కోల్డ్ ప్రెస్డ్ నూనెలకు ఆదరణ పెరుగుతున్న సమయంలో ఇటువంటి యూనిట్ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అయ్యలూరు మెట్టలో ఏర్పాటు చేసిన "స్వేచ్ఛ బుల్ డ్రివెన్ కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్"లో వేరుశెనగ, నువ్వులు తదితర నూనె గింజల నుంచి సాంప్రదాయ పద్ధతిలో గానుగ నూనెను తయారు చేసి వినియోగదారులకు అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.3,79,875లు కాగా, ఇందులో కెనరా బ్యాంకు ద్వారా రూ.3,39,983ల రుణం, లబ్ధిదారుడి వాటాగా రూ.39,887లు సమకూరగా, పి ఎమ్ ఎఫ్ ఎమ్ ఈ పథకం కింద 35 శాతం సబ్సిడీగా రూ.1,32,954లు మంజూరైనట్లు తెలిపారు. ఇలాంటి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలను మరింతగా ప్రోత్సహించి, రైతుల ఉత్పత్తులకు స్థానికంగానే విలువ జోడించి మార్కెటింగ్ అవకాశాలను కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ఔత్సాహికులు పీఎంఎఫ్ ఎం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com